www.quicktodaynews.com
RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY
తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.
తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476
క్విక్ టుడే
తెలుగు దినపత్రిక

EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 182 | ఆదివారం, మార్చి 24 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

## విచారణకు సహకరించని ఎమ్మెల్సీ కవిత



**- రౌస్ అవెన్యూ కోర్టుకు వివరించిన ఇడి**
**- కవితకు మరో మూడ్రోజుల కస్టడీ పొడిగింపు**
**- కస్టడీ ముగియడంతో కోర్టులో హాజరుపర్చిన ఇడి**

**న్యూఢిల్లీ,(క్విక్ టుడే )**ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో అరెస్ట్ అయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత కస్టడీని కోర్టు మరో మూడ్రోజులు పొడగించింది. అలాగే ఆమెకు మెడికల్ చెకప్ చేయిస్తున్నామని ఇడి కోర్టుకు వివరించింది. కస్టడీ ముగియడంతో శనివారం కోర్టులో కవితను మాజరు పర్చిన ఇడి, మరో ఐదు రోజుల కస్టడీ కోరింది. అయితే కోర్టు కేవలం మూడ్రోజులు మాత్రమే అనుమతించింది. అంతకుముందు తమ విచారణకు కవిత సహకరించడం లేదని ఈడీ ఆరోపించింది. సమీర్ మహీంద్రతో కలిపి కవితను ప్రశ్నించాలని తెలిపింది. లిక్కర్ స్కామ్ లో రూ.కోట్లలో కిక్ బ్యాక్‌లు అందాయని ఈడీ పేర్కొంది. సౌత్‌గ్రూప్‌కు రూ.100కోట్లు చేరాయని ఆరోపించింది. కవిత ఫోన్ డేటాను తొలిగించినట్లు తమ దర్యాప్తులో తేలిందని ఈడీ కోర్టుకు తెలియజేసింది. అలాగే ఆమె కుటుంబ సభ్యుల వివరాలను ఇవ్వడం లేదని ఈడీ తరఫు లాయర్ ఆరోపించారు. కవిత మేనల్లుడి వ్యాపారానికి సంబంధించిన వివరాలు అడినట్లు ఈడీ తెలిపింది. ప్రస్తుతం కవిత మేనల్లుడి ఇంట్లో సోదాలు జరుగుతున్నాయని ఈడీ పేర్కొంది. కవితను ఆమె మొబైల్ ఫోన్‌కు సంబంధించిన ఫోరెన్సిక్ సైన్స్ నివేదికతో విచారిస్తున్నామని ఈడీ తరఫు లాయర్ తెలియజేశారు. సోదాల్లో మేనల్లుడి ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అంతకుముందు మీడియాతో మాట్లాడిన కవిత ఈ కేసుల రాజకీయ కోణంలో కుట్ర కేసుగా అభివర్ణించారు. ప్రస్తుతం కవిత ఈడీ విచారణను ఎదుర్కొంటున్నారు. అయితే విచారణ సమయంలో కవిత తీవ్రమైన రక్తపోటును ఎదుర్కొం టున్నారు. ఈ క్రమంలో ఆరోగ్య పరిస్థితికి సంబంధించి పీఎంఎల్‌ఏ కోర్టులో కవిత పిటిషన్ దాఖలు చేశారు. మందులు వాడుతున్నప్పటికీ రక్తపోటు నియంత్రణలోకి రావడం లేదని, ఈడీ అధికారులు వైద్య పరీక్షలు నివేదికలు అందించడం లేదని పిటిషన్‌లో తెలిపారు. వైద్య పరీక్షలు నివేదికలిచ్చేలా ఈడీకి ఆదేశాలు ఇవ్వాలని న్యాయస్థానంలో కవిత పిటిషన్ దాఖలు చేశారు. మెడికల్ రికార్డ్స్ రిపోర్ట్స్ అందించాలంటూ ఎమ్మెల్సీ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌కు సంబంధించి ఈనెల 15 నుంచి కవిత ఈడీ కస్టడీలో ఉన్నారు. కస్టడీలో తనకు నిర్వహించిన మెడికల్ రిపోర్ట్స్ అందించాలని పిటిషన్‌లో కోరారు.

## బిజెపిలో చేరిన ఆరుగురు బహిష్కృత ఎమ్మెల్యేలు



**న్యూఢిల్లీ,మార్చి23:** రాజ్యసభలో ఎన్నికల్లో క్రాస్ ఓటు వేసిన ఆరుగురు కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యేలు శనివారం బీజేపీలో చేరారు. వీరితో పాటు ముగ్గురు ఇండిపెండెంట్ ఎమ్మెల్యేలు కూడా కేంద్రమంత్రి అనురాగ్ సింగ్ ఠాగూర్ సమక్షంలో ఖాషాయం కండువా కప్పుకున్నారు. ఆరుగురు రెబల్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సుధీర్ శర్మ, రవిఠాకూర్, రాజిందర్ రాణా, ఇందర్ దత్ లఖన్ పాల్, చైతన్య శర్మ, దేవిందర్ కుమార్ భుట్టోలపై ఫిబ్రవరి 29 న అనర్హత వేటు పడింది. దీంతో ఎన్నికల సంఘం ఆయా నియోజకవర్గాలకు ఉప ఎన్నికలను ప్రకటించింది. ఈ తొమ్మిది మంది ఎమ్మెల్యేల మద్దతు కారణంగా రాష్ట్రంలోని ఏకైక రాజ్యసభ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడంతో ముఖ్యమంత్రి సుఖ్ విందర్ సింగ్ సుఖూ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఫిబ్రవరి నెలల సంక్షోభంలోపడింది.

## కత్తులు నూరుతున్న పార్టీలు

**– పరస్పర విమర్శలతో వేడెక్కిన తెలంగాణ**
**– రేవంత్ పాలనాతీరుపై ప్రజల్లో భరోసా**

**హైదరాబాద్,(క్విక్ టుడే )** తెలంగాణలో టీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు దూకుడుగా తమ రాజకీయాలకు పదును పెడుతున్నాయి. ఎవరికి వారు పరస్పర విమర్శలతో వ్యూహ రచనలకు పూను కుంటున్నారు. ప్రత్యర్థులకు ఆలోచనలకు అందకుండా వ్యూహాలు రచించేస్తున్నారు. బిఆర్ఎస్ లక్ష్యంగా బిజెపి, కాంగ్రెస్ విమర్శలకు దిగుతున్నారు. గతంలో పదేళ్ల బిఆర్ఎస్ పాలనా పాపాలను లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల్లో కూడా అదే అస్త్రం కాబోతున్నది. అయితే గత వందరోజుల పాలన తీరు కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉంది. ప్రజల్లో కూడా సానుకూలత ఏర్పడింది. దీంతో ఆ పార్టీ అత్యధిక ఎంపి సీట్లు గెల్చుకునేందుకు వ్యూహం పన్నుతోంది. మరీ ముఖ్యంగా సిఎం రేవంత్ రెడ్డి పాలనాతీరు ప్రజల్లో బాగా నాటుకు పోయింది. ఆయన పట్ల ప్రజల్లో ఆరాధనా భావం ఏర్పడుతోంది. ఏదైనా చేయగలడన్న నమ్మకం ఏర్పడింది. అలాగే మోడీ పాలనా వైఫల్యాలను కూడా కాంగ్రెస్ ప్రచారంలో ఎండగట్టబోతున్నది. మరోవైపు ఎన్నికల్లో అభ్యర్థులను దింపడమే కష్టంగా మారిన తరుణంలో కెసిఆర్ వ్యూహం ఎలా ఉంటుందో చెప్పడం కష్టం. ప్రజల్లో ఆదరణ కోల్పోవడంతో ఆ పార్టీకి ఎంపి సీట్లు గెలవడం గడ్డుగా మారింది. ఇప్పటికే బిజెపి, కాంగ్రెస్ లక్ష్యంగా కెసిఆర్ మెల్లగా విమర్శలకు దిగుతున్నారు. కేజ్రీవాల్ అరెస్ట్‌పై తొలిసారిగా స్పందించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ప్రస్తుతం తెలంగాణ బిఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్‌లతో పాటు ఇతర పార్టీలు ఉన్నా.. తారాస్థాయి పోరుమాత్రం కాంగ్రెస్, బీజేపీల మధ్యనే ఉండబోతోంది. ఇటీవల చేసిన కొన్ని సర్వేల్లో బిజెపి,కాంగ్రెస్‌లకు మాత్రమే పోటీ ఉంటుందని సర్వేలు చెబుతున్నాయి.

## మాస్కోలో ఉగ్రదాడి

**- కాన్సర్ట్ హాలులో ఐదుగురు ముష్కరుల కాల్పులు - ఆర్మీ యూనిఫాంలో ప్రవేశించిన ముష్కరులు**
**- 140 మంది మృతి.. 100 మందికి పైగా గాయాలు - ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించిన పుతిన్ - నేడు జాతీయ సంతాప దినంగా ప్రకటన**



**మాస్కో,మార్చి23:** రష్యా రాజధాని మాస్కోలోని రాక్ కాన్సర్ట్ మాల్‌లో ఉగ్రదాడి జరిగింది. నిన్న కొందరు ముష్కరులు ఈ మాల్‌లో కాల్పులు జరి పారు. ఇందులో 140 మందికి పైగా మర ణించారు. చాలా మంది తీవ్రంగా గాయప డ్డారు. రష్యా ప్రభుత్వం దీనిని ఉగ్రవాద దాడిగా పేర్కొంది. రష్యా మానవ హక్కుల కమిషన్‌తో పాటు పలు దేశాలు కూడా ఈ దాడిని ఖండిం చాయి. అయితే ఇలాంటి దాడితో రష్యా వణికి పోవడం ఇదే తొలిసారి కాదు. రష్యాలోని మాస్కో గత 25 ఏళ్లలో ఇలాంటి అనేక దాడుల ను ఎదుర్కొంది. ఇందులో వందలాది మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. క్షతగా త్రులను వెంటనే సమీప ఆసుపత్రికి తరలిం చారు. దాడి చేసిన వారు ఆర్మీ యూనిఫాంలో వచ్చారు. దాడి చేసిన వ్యక్తులు క్రోకస్ సిటీ హాల్‌పై కూడా గ్రెనేడ్ విసిరారు. దీంతో మాల్ లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. వందలాది మంది ఇప్పటికీ మాల్‌లో చిక్కు కున్నట్లు భావిస్తున్నారు. రెస్క్యూ ఆపరేషన్ పనులు ప్రారంభమ య్యాయి. రష్యన్ రెస్క్యూ సర్వీస్ క్రోకస్ సిటీ హాల్ కచేరీ వేదిక బేస్మెంట్ నుండి సుమారు 100 మందిని ఖాళీ చేయించింది.కచేరీ హాలులో రెండో పేలుడు కూడా సంభవించినందున ఈ దాడిలో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. ఉగ్రదాడి తర్వాత రష్యా ఫెడరల్ సెక్యూ రిటీ సర్వీస్ (ఎఫ్ఎస్‌బి) రంగంలోకి దిగింది. ఈ దాడికి సంబంధించి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపింది.

## కవిత అరెస్ట్‌పై కెసిఆర్ ఎందుకు స్పందించలేదు

**కవిత అరెస్ట్‌కు తెలంగాణకు సంబంధం ఏమిటి**
**కేజ్రీవాల్ అరెస్ట్ చీకటి రోజు ఎలా అవుతుంది**
**ఢిల్లీ అవినీతి ఊడలు తెలంగాణ దాకా పాకాయి**
**అరెస్టులతో బిజెపికి ఏం సంబంధమో చెప్పాలి**
**కెసిఆర్ తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి**
**హైదరాబాద్‌లో ప్రతి ఒక్కరూ ఓటేయాలని పిలుపు**



**హైదరాబాద్,(క్విక్ టుడే )**తప్పు చేసిన వారిని అరెస్టు చేస్తే కక్ష సాధింపు ఎలా అవుతుందో కేసీఆర్ సమాధానం చెప్పాలని కేంద్రమంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. కవిత అరెస్ట్‌కు తెలంగాణకు సంబంధం ఏమిటని ప్రశ్నించారు. శనివారం నాంపల్లిలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దిల్లీ మద్యం కుంభకోణం కేసులో కేంద్ర దర్యాప్తు సంస్థలు పలుమార్లు నోటీసులు ఇచ్చినా.. సమాధానం ఇవ్వకుండా తప్పించుకున్నారన్నారు. దిల్లీ లిక్కర్ స్కామ్‌లో సాక్ష్యాలు ఉన్నాయి. ఈ కేసులో తమ కుటుంబానికి, దిల్లీ సీఎం కేజీవ్రాల్‌కు సంబంధం లేదని కేసీఆర్ చెప్పగలరా అని ప్రశ్నించారు. మద్యం పాలసీలో దిల్లీలోని ఆప్ ప్రభుత్వం అవకతవకలు చేసింది. దిల్లీలో తీగ లాగితే తెలంగాణలో దొరికింది. కేజీవ్రాల్, కవిత అరెస్టును దేశమంతా సమర్థిస్తోంది. ఈ కేసుకు సంబంధించి కేసీఆర్‌తో చర్చకు మేం సిద్ధం. అక్రమాలను ఆధారాలతో సహా నిరూపిస్తా. కేజీవ్రాల్ తప్పు లేదని కేసీఆర్ నిరూపించగలరా అని నిలదీసారు. కవిత అరెస్టుకు తెలంగాణ రాజకీయాలకు సంబంధం లేదని అన్నారు. కేజీవ్రాల్ అరెస్టును ఖండించిన కేసీఆర్.. కవిత అరెస్టుపై ఎందుకు స్పందించలేదన్నారు. కవిత అరెస్టు విషయంలో కేసీఆర్ మౌనానికి కారణమేంటో ప్రజలకు చెప్పాలి. కాళేశ్వరం అవినీతిపై దమ్మొంటే సీఎం రేవంత్‌రెడ్డి సీబీఐ విచారణ జరిపించాలన్నారు. తెలంగాణలోని 17పార్లమెంట్ స్థానాల్లో భాజపా ఒంటరిగానే పోటీ చేస్తుందని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు.

## అరెస్ట్, కస్టడీపై హైకోర్టుకు కేజ్రీవాల్

**న్యూఢిల్లీ,(క్విక్ టుడే )** ఢిల్లీ మద్యం కుంభకోణంలో అరెస్టైన ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తాజాగా హైకోర్టును ఆశ్రయించారు. అరెస్ట్, ఈడీ విధించిన రిమాండ్‌ను సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ వేశారు. తన పిటిషన్‌ను అత్యవసరంగా ఆదివారం లోపు విచారించాలని విజ్ఞప్తి చేశారు. లిక్కర్ స్కామ్‌లో కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు గురువారం రాత్రి అరెస్ట్ చేశారు. అనంతరం కోర్టులో హాజరుపరచగా ఏడు రోజులు ఈడీ కస్టడీకి కోర్టు అనుమతిచ్చింది. తాజాగా ఈ రిమాండ్‌ను సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ వేశారు. ఎమర్జెనీగా 24 గంటల్లో విచారించాలని ఆయన కోరారు.

## విద్యుత్ శాఖలో కారుణ్య నియామకాలు

**తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం**

**హైదరాబాద్,(క్విక్ టుడే )** విద్యుత్ శాఖలో నియామకాలపై తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ శాఖలో కారుణ్య నియామకాలను రద్దు చేస్తూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉత్తర్వులు వెలువరించింది. తాజాగా ఆ ఉత్తర్వులను కాంగ్రెస్ సర్కార్ ఉపసహంరించుకుంది. దీంతో ఈ శాఖలో కారుణ్య నియామకాలు కొనసాగను న్నాయి. ఇందుకు సంబంధించిన యూనిఫాం పాలసీపై ఫోకస్ పెట్టాలని ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్ పరిధిలోని అన్ని కార్యాలయాలకు అఓఆ ఆదేశాలు జారీ చేశారు.

## మరో ముగ్గురు అభ్యర్థులను ప్రకటించిన కేసీఆర్



**సికింద్రాబాద్‌కు పద్మారావు..భువనగిరికి క్యామ మల్లేశం - నల్లగొండ నుంచి కంచర్ల కృష్ణారెడ్డి పేరు ప్రకటన**

**హైదరాబాద్,(క్విక్ టుడే )** లోక్‌సభ ఎన్నికలకు బిఆర్ఎస్ అభ్యర్థుల ఎంపిక పూర్తయ్యింది. హైదరాబాద్ మినహా అన్ని స్థానాలను ప్రకటించారు. దీంతో 16 స్థానాలకు అభ్యర్థుల ఖరారు పూర్తయ్యింది. తాజాగా ముగ్గురు అభ్యర్థులను కెసిఆర్ ప్రకటించారు. తొలుత సికింద్రాబాద్‌కు పద్మారావును తరవాతఇద్దరు అభ్యర్థుల ను భారాస ప్రకటించింది. భువనగిరి నుంచి క్యామ మల్లేశ్, నల్గొండ నుంచి కంచర్ల కృష్ణారెడ్డి పోటీ చేస్తారని అధినేత కేసీఆర్ ప్రకటించారు. ఇప్పటి వరకు హైదరాబాద్ మినహా అన్ని లోక్‌సభ స్థానాలకు భారాస అభ్యర్థులను ప్రకటించింది. అంతకుముందు సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానానికి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని ఖరారు చేసింది. పార్టీ సీనియర్ నేత పద్మారావు గౌడ్‌ను బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఎంపి అభ్యర్థిగా ఎంపిక చేశారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో శనివారం ఆయన పార్లమెంట్ నియోజకవర్గ నేతలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నాయకులు అభిప్రాయం మేరకు సికింద్రాబాద్ అభ్యర్థిగా పద్మారావు పేరును ఖరారు చేశారు. ఇప్పటి వరకు 14 స్థానాలకు బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించింది. భువనగిరి, నల్గొండ, హైదరాబాద్ పార్లమెంట్ స్థానాలకు ఇంకా అభ్యర్థులను ప్రకటించాల్సి ఉన్నది.

# సర్ మౌంట్ స్కూల్లో సైన్స్ విజ్ఞాన వేదిక




**ఉప్పల్, (క్విక్ టుడే ):-** పిల్లలు చేసిన సైన్స్ ప్రాజెక్టు ప్రతి ఒక్కరిని ఆలోచించేలా విధంగా ఉన్నాయి. పిల్లలు చేసిన ప్రాజెక్టులలో ముఖ్యంగా మనిషి గుండె పనితీరు, డయాలసిస్, వ్యర్థ పదార్థాల ద్వారా విద్యుత్ తయారు, ప్లాస్టిక్ వాడకం తగ్గించడం ఎలా, పర్యావరణాన్ని రక్షించుకోవడం ఎలా, వ్యవసాయ ఉత్పత్తుల్లో పెస్టిసైడ్స్ వాడకుండా తగ్గించడం ఎలా, నిజజీవితంలో జరుగుతూ సైన్స్ కి సంబంధించిన ప్రతి ఒక్క ప్రాజెక్టు ద్వారా ఆలోచించే విధంగా ఉన్నాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఐఐసీటీ సైంటిస్ట్ రమేష్ గారు పిల్లలు చేసిన ప్రాజెక్టులు వాళ్ళు వివరించే విధానం చూసి హర్షం వ్యక్తం చేశారు. చిన్నప్పటినుంచి సైన్స్ పైన అవగాహన కల్పించి ఇలాంటి విషయాలను పిల్లల ద్వారా ప్రాజెక్టుల రూపంలో తెలియచేస్తూ సైన్స్ ని నిజ జీవితంలో అన్వయించుకొని ప్రతి ఒక్కరు సైంటిస్ట్ కావాలని ఆయన తెలిపారు. ఉప్పల్ ఎక్స్ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి గారు మాట్లాడుతూ మనిషిని చీకటి నుండి వెలుగులోకి తీసుకొచ్చింది సైన్స్ అన్నారు. సైన్స్ లేనిది మన జీవితం లేదు.. మా పిల్లల ప్రాజెక్టు ద్వారా పదిమందిలో ఒక్కరు మార్పు స్వాగతించిన మాకు చాలా ఆనందమని అన్నారు. సైన్స్ విజ్ఞాన వేదిక తో పాటు, ఉప్పల్ సర్కిల్లో మొట్టమొదటిగా 80 ఇంచుల డిజిటల్ ప్యానెల్ స్క్రీన్ ని ప్రారంభించిన ఏకైక స్కూల్ సర్ మౌంట్ అని అన్నారు. దీని ద్వారా పిల్లలకి 3%ఐ% లైవ్ క్లాసెస్ అందుబాటులోకి తేవడం ద్వారా పిల్లలకు లైవ్ అనుభవాన్ని కలిగించవచ్చుని ఈ విజ్ఞాన వేదిక తో పాటు, డిజిటల్ ప్యానెల్ ఓపెనింగ్ తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు తల్లిదండ్రులు.

సర్ మౌంట్ చేస్తున్న ప్రతి ఒక్క కార్యక్రమం ఊహించిన స్థాయి కన్నా గొప్పగా ఉంటుందని మా పిల్లలు ఇంట్లో ఉండటం కన్నా స్కూల్ కి వెళ్లడానికి ఇష్టపడతారని అన్నారు ఈ కార్యక్రమంలో ట్రాస్మా ప్రెసిడెంట్ నాగరాజు గారు, తల్లిదండ్రులు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




# నల్లగొండ నుంచి కంచర్ల కృష్ణారెడ్డి, భువనగిరి నుంచి క్యామా మల్లేష్

## లోక్‌సభ అభ్యర్థులను ప్రకటించిన బీఆర్ఎస్

**నల్లగొండ జిల్లా ప్రతినిధి. మార్చి 23 (క్విక్ టుడే) :**
బీఆర్ఎస్ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థిగా కంచర్ల కృష్ణారెడ్డి, భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా క్యామా మల్లేష్ లను బీఆర్ఎస్ ప్రకటించింది. నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థులుగా శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తనయుడు గుత్తా అమిత్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్ రెడ్డి. మాజీ ఎమ్మెల్సీ తేరా చిన్నపరెడ్డి. గిరిజన కార్పొరేషన్ చైర్మన్ రామచంద్రనాయక్. సీనియర్ నాయకులు చెరుకు సుధాకర్. భువనగిరి పార్లమెంటు నుండి భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి . ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య. మాజీ ఎమ్మెల్సీ తెర చిన్నపరెడ్డి. జిట్ట బాలకృష్ణారెడ్డి తదితరులు టికెట్ కావాలని పోటీపడ్డారు. భారతీయ జనతా పార్టీ నుండి నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థిగా హుజూర్నగర్ మాజీ ఎమ్మెల్యే, శానపూడి సైదిరెడ్డి. భువనగిరి మాజీ ఎంపీ భువనగిరి నుండి బూర నర్సయ్య గౌడ్ లకు టికెట్ కేటాయించారు కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రివర్యులు కుందూరు జానారెడ్డి తనయుడు కుందూరు రఘువీర్ రెడ్డికి టికెట్ కేటాయించారు. కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిత్వంపై ప్రతిష్ట నెలకొంది. కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా పిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డి. కోమటిరెడ్డి చంద్ర పవన్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇస్తే పార్టీలోకి వచ్చి పోటీ చేయడానికి గుత్తా అమిత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సూర్యాపేట డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్. సీనియర్ నాయకులుగా ఉన్న కైలాస నేత




పోటీ పడుతున్నారు. పార్టీ అవకాశం ఇస్తే పోటీ చేయడానికి సిద్ధమని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన సతీమణి లక్ష్మి ని పోటీలో నిలపడానికి సిద్ధమని ప్రకటించారు. తాను టికెట్ అడగడం లేదన్నారు. బీసీలకు టికెట్ కేటాయించాలని రాజగోపాల్ రెడ్డి కోరినట్టు వెల్లడించారు. ఏది ఏమైనా కోమటిరెడ్డి కుటుంబం చూపిన వారికి చామల కిరణ్ కుమార్ రెడ్డికి పోటీ నెలకొన్నది సిపిఎం భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా జహంగీర్ కు కేటాయించారు. నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థిని కేటాయించలేదు. భారతీయ జనతా పార్టీ. భారతీయ రాష్ట్ర సమితిలు అభ్యర్థులు నిలపడంలో ముందంజలో ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ భువనగిరి అభ్యర్థిత్వంపై పై ప్రతిష్ట నెలకొన్నది అన్ని పార్టీల అభ్యర్థులు ప్రకటించిన తర్వాతనే భువనగిరి అభ్యర్థిని ప్రకటించేటట్లు గా ఉన్నది.




# కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి

**బీసీలకు 10 సీట్లు కేటాయించిన పార్టీకి మద్దతు ఇవ్వాలి**
**బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు గవ్వల భరత్**



**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 23 (క్విక్ టుడే ) :** రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బీసీలకు 10 సీట్లు కేటాయిస్తుందో బీసీలు అందరు ఆ రాజకీయ పార్టీని గెలిపించాలని బిసి యువజన సంఘం జాతీయ అధ్యక్షులు గవ్వల భరత్ కోరారు. శనివారం స్థానిక ఎస్ బి ఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ లందరూ ఈ రాజకీయ పార్టీని బిచ్చం అడగడం లేదన్నారు. అక్కర కూడా లేదన్నారు. ఆర్ కృష్ణ అన్న నేతృత్వంలో ఉద్యమిస్తున్నామని వెల్లడించారు. ప్రతి జిల్లాలో 25 మందితో కోర్ కమిటీ వేస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండలాల్లో 12 మంది చొప్పున ట్రైనింగ్ ఇప్పించి. ప్రతి వ్యక్తి నెలకు 50 వేల నుండి ఒక లక్ష వరకు సంపాదించేలా ఆర్థికంగా బలోపేతం అయ్యే దిశగా కార్యాచరణ రూపొందిస్తున్నామన్నారు. అన్ని రాజకీయ పార్టీలో 30 40 సంవత్సరాలుగా బీసీలు ఊడిగం చేస్తున్నారని, గెలుపు గుర్రాల పేరుతో టికెట్లు ఇవ్వడం లేదని వాపోయారు. నామినేటెడ్ పోస్టుల్లో సైతం బీసీలను చిన్నచూపు చూస్తూ అనుగదొక్కుతున్నారన్నారు. 70 సంవత్సరాలుగా భరించాం ఇక భరించలేమన్నారు. పార్లమెంటులో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జనాభాలో 56% ఉన్న బీసీలకు 27% రిజర్వేషన్లు, తొమ్మిది శాతం ఉన్న ఈ బీసీలకు 10% రిజర్వేషన్లు ఇవ్వడం ఎంతవరకు న్యాయమన్నారు. బీసీలెంత సంఘటితంగా ఉద్యమించాలని కోరారు. బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు నీలా వెంకటేష్ మాట్లాడుతూ జనగణంలో కుల గణన చేపట్టాలని బీసీలు ఎన్నో సంవత్సరాలుగా ఉద్యమిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని వాపోయారు. ఆర్ కృష్ణను నీతుతుందో 70 సార్లు ప్రధానమంత్రి కలిసిన అతిగతి లేదన్నారు. ఈ బీసీ రిజర్వేషన్లు ఎవరు అడగకపోయినా ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ, విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జిల్లపల్లి అంజి. రామకృష్ణ నందగోపాల్ మూలాసు ప్రసన్న మిర్యాల యాదగిరి ప్రవీణ్ రాజేష్ ఒంగోలు నారాయణ బక్కతుర్ల యాదయ్య రామలింగం శివ రాజకుమార్ మిర్యాల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.






# పదో తరగతి విద్యార్థులకు మజ్జిగ పంపిణీ

### ఆసరా స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ



**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 23. (క్విక్ టుడే) :** ప్రతి ఒక్కరు సామాజిక, సేవ కార్యక్రమాలలో ముందుండాలని స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు మేడి హరికృష్ణ కోరారు.మండుతున్న ఎండలలో పరిక్షలు రాసే పదవ తరగతి విద్యార్థులకు ఉపశమనం కలగడానికి ఆసరా స్వచ్ఛంధ సేవ సంస్థ చైర్మన్ మేడి హరికృష్ణ ఆధ్యర్యంలో చిట్యాల మండల కేంద్రంలో పదవ తరగతి పరిక్షా కేంద్రాలలోని విద్యార్థులకు మజ్జిగ ఫ్యాకెట్లను అందజేశారు.ఈ సందర్భంగా మేడి హరికృష్ణ మాట్లాడుతూ ప్రజాసేవ కోసం ఆసరా స్వచ్ఛంధ సేవా సంస్థ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు.మండలంలోని పలు గ్రామాల నుండి విద్యార్థులు పరిక్షలు రాయడానికి వస్తుండటంతో,ఎండ వేడికి అధికంగా ఉంటుండడం వలన విద్యార్థులకు మజ్జిక ఫ్యాకెట్లు పంపిణీ చేశానన్నారు. మా యొక్క సంస్థ ఆధ్యర్యంలో రానున్న రోజుల్లో ఇంకా ఏన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల్ రెడ్డి,నర్ర భిక్షంరెడ్డి,ఎల్లచారి,నాగరాజు,లింగస్వామి,తదితరులు పాల్గొన్నారు.

# రన్ ఫర్ జీసస్ పోస్టర్ ఆవిష్కరణ..



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. మార్చి 23 (క్విక్ టుడే) :** రన్ ఫర్ జీసస్ పోస్టర్ ను, టీ షర్ట్ లను శనివారం హైదరాబాద్ లోని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆయన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీస్తు సిలువపై మరణించి తిరిగి మూడో రోజున తిరిగి జన్మించడం గొప్ప విశేషమని ప్రభువైన ఏసుక్రీస్తు తమ రక్తం శిలువపై చిందించి మానవాళికి పాప విమోచన కలిగించాడని అందుకోసం నిర్వహిస్తున్న రన్ ఫర్ జీసస్ ప్రాముఖ్యతను వివరించారు. ఏసుక్రీస్తు పేదలను దిక్కులేని వారిని అభాగ్యులను ఆదరించి ఆర్థికంగా లేని వారికి సహాయం చేయాలని ప్రభువు చెప్పిన బాటలో పయనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎంసిఏ జిల్లా అధ్యక్షుడు టీఎస్ విలియమ్స్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రేఖల భద్రాద్రి, ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ పొలిటికల్ సెక్రటరీ పసల శౌరయ్య, డాక్టర్ కట్ట మోజెస్, జాషువా నాడర్, డాక్టర్ అమృతయ్య, సిఎస్ఐ చర్చ్ కార్యదర్శి సంపూర్ణ దేవి తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారం తీసుకుంటేనే ఆరోగ్యం

### ఐసీడీఎస్ అధికారి సక్కుబాయి



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. మార్చి 23. (క్విక్ టుడే ) :** చిన్నారులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ జిల్లా అధికారిణి సక్కుబాయి అన్నారు.శనివారం స్థానిక మాన్యంచెల్క అంగన్వాడి కేంద్రంలో జరిగిన పోషణ్ పక్షోత్సవాల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. చిరు ధాన్యాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయన్నారు. ప్రతి రోజు చిన్నారులు, బాలింతలు తినడం వల్ల ఎటువంటి అనారోగ్యం పాలు కాకుండా ఉంటారన్నారు. చిరుధాన్యాలు, మిల్లెట్స్, పోషకాహారం, ఆరోగ్యంపై చిన్నారులకు, గర్భిణులకు అవగాహన కల్పించారు. అనంతరం చిన్నారులకు, బాలింతలకు పౌష్టికాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ సిబ్బంది అరుణ్కుమార్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఫిరోజ్ఫాతిమా, సూపర్వైజర్, అంగన్వాడి టీచర్లు , బాలింతలు , చిన్నారులు పాల్గొన్నారు,

# రాష్ట్రస్థాయి ఫుట్బాల్ క్రీడలకు ముగ్గురు ఎంపిక



**నల్లగొండ జిల్లా ప్రతినిధి.మార్చి 23. (క్విక్ టుడే) :** ఏప్రిల్ నెలలో చత్తీస్ ఘడ్ రాష్ట్రంలో జరగబోయే అండర్-20 బాలుర జాతీయ స్థాయి ఫుట్బాల్ ఛాంపియన్షిప్ పోటీలకు గాను, శనివారం నుండినుండి 3 రోజుల పాటు తెలంగాణ ఫుట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, సికింద్రాబాద్ జింఖానా ఫుట్బాల్ గ్రౌండ్స్ నందు రాష్ట్ర జట్టు సెలక్షన్ ట్రయల్స్ ను నిర్వహించనున్నట్లు తెలంగాణ ఫుట్బాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మ పాల గిరిబాబు తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు.

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ నందు ఫుట్బాల్ కోచ్ లు గడసంతుల మధుసూదన్, మద్ది కరుణాకర్ పర్యవేక్షణలో ఉమ్మడి నల్లగొండ జిల్లా సెలక్షన్ ట్రయల్స్ ను నిర్వహించి ముగ్గురు ఫుట్బాల్ క్రీడాకారులు జి .కుశాల్, మేకల దాసు, ఎన్ .వెంకన్న లను ఎంపిక చేసినట్లు తెలిపారు.

# జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### టీయూడబ్ల్యూజేఐజేయు జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 23. (క్విక్ టుడే ) :** రాష్ట్ర పిలుపుమేరకు టీయూడబ్ల్యూజె, ఐ జే యు ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కమిటీ కలెక్టరేట్ లో జాయింట్ కలెక్టర్కు వినతిపత్రం అందజేసారు .ఈ సందర్భంగాజిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొన్నటువంటి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని. ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా జర్నలిస్టులు సమస్యలపై వెజ్ బోర్డ్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. మీడియా కమిషన్ రాజ్యాంగ భద్రత కల్పించాలని. భారత ప్రజాస్వామ్యానికి నాలుగవ స్తంభంగా పరిగణిస్తున్న జర్నలిస్టులకు స్వేచ్ఛను కల్పించి జర్నలిస్టుల భద్రత రక్షణ మీడియా స్వేచ్ఛ కోసం కేంద్ర ప్రభుత్వం వెంటనే చట్టాన్ని తీసుకురావాలని వర్కింగ్ జర్నలిస్టులు నాన్ వర్కింగ్ జన్మించిన కోసం తక్షణమే ప్రభుత్వం వేస్ట్ బోర్డ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణలోని గత కొంతకాలంగా పెండింగ్లో ఉన్నటువంటి





ఇండ్లు ఇండ్ల స్థలాలను ప్రభుత్వం ఎమ్మటే పరిష్కరించాలని కోరారు.గత పాలనలో జర్నలిస్టులు అనేక ఇబ్బందులు పడ్డ పరిస్థితి గమనించిన నూతన ప్రభుత్వం వారికి హెల్త్ కార్డులు ఇండ్ల స్థలాలు ఇండ్లు త్వరగా నిర్మాణం చేసి వారి సమస్యలను పరిష్కరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా నల్గొండ జిల్లా అధ్యక్షులు దోటి శ్రీనివాస్ ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షుడు పులిమామిడి మహేందర్ రెడ్డి. దోస్పాటి సత్యనారాయణ బ్యూరో చీఫ్ సూర్య. సీనియర్ జర్నలిస్టు రెడ్డి పల్లి యాదగిరి. నల్గొండ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు జిల్లా యాదగిరి కత్తుల యాదగిరి చిన్న పత్రికల సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల రామకృష్ణ. సూర్య స్టాఫ్ రిపోర్టర్ మాధురి యాదగిరి. సిటీ కేబుల్ రవి, ఫోటోగ్రాఫర్స్ శ్రీనివాస్, విజయ్, వార్త రిపోర్టర్ కనకయ్య ఎడిటర్ అశోక్ . సీనియర్ జర్నలిస్టు ముత్తయ్య. చింత యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మలకు మంత్రి పదవా.. సిగ్గు, శరం ఉండాలె

### : రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు..

**న్యూఢిల్లీ :**తుమ్మల నాగేశ్వర్రావుకు మంత్రి పదవి ఇవ్వడంపై కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ఉద్యమకారుడు కానీ తుమ్మలకు మంత్రి పదవి ఇవ్వడానికి సిగ్గు, శరం ఉందా..? అని ప్రశ్నించారు. ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఇలా నోరు జారారు.గత ప్రభుత్వం తుమ్మలకు మంత్రి పదవి ఇచ్చిన విషయంపైనే కోమటిరెడ్డి రాజగోపాల్రెడ్డి మాట్లాడినా.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఆయనకు మంత్రి పదవి కట్టబెట్టిన విష యాన్ని గుర్తించలేకపోయారు. అసలు తుమ్మల నాగేశ్వర్రావు ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో ఉన్న విషయాన్ని కూడా రాజగోపాల్ రెడ్డి మర్చిపోయినట్టుకున్నారు. అందుకే తుమ్మల బీఆర్ఎస్ నేతనే అన్న భ్రమలో ఆయనపై తీవ్ర



వ్యాఖ్యలు చేశారు. తుమ్మలకు మంత్రి పదవి ఇవ్వడానికి సిగ్గు, శరం ఉందా తుమ్మల నాగేశ్వరరావుపై ఆరోపణలు చేసిన కోమటిరెడ్డి రాజగో పాల్ రెడ్డితుమ్మల ఉద్యమకారుడు కాదు అలాంటి వ్యక్తికి బీఆర్ఎస్ పార్టీలో మంత్రి పదవి ఎలా ఇచ్చారు? కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కాగా, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీరును తెలంగాణ ప్రజలు ఎద్దేవా చేస్తున్నారు. తుమ్మల నాగేశ్వర్రావు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలోనే మంత్రిగా ఉన్నాడన్న సోయి కూడా రాజగోపాల్రెడ్డికి లేనట్టుందని నవ్వుకుంటున్నారు. గతంలో తుమ్మలకు మంత్రి పదవి ఇవ్వడం సిగ్గు, శరం లేని పని అయితే.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభత్వంలో కూడా మంత్రి పదవి ఎందుకిచ్చారని ప్రశ్నిస్తున్నారు.ఇదిలావుంటే రాజ గోపాల్రెడ్డి వ్యాఖ్యలపై మంత్రి తుమ్మల నాగేశ్వర్రావు కూడా తన సన్నిహితుల దగ్గర అసహనం వ్యక్తం చేసినట్లు తెలు స్తున్నది. తాను ఇప్పుడు సొంత పార్టీ నేతనే అన్న సోయి కూడా రాజగోపాల్ రెడ్డికి లేకపోతే ఎలా..? అని అసంతృప్తి వెళ్లగ క్కినట్టు సమాచారం. ఈ నేపథ్యంలో రాజగోపాల్రెడ్డి వ్యాఖ్య లపై సీఎం రేవంత్రెడ్డి, ప్రభుత్వంలోని ఇతర అగ్ర నేతలు కూడా గుర్రుగా ఉన్నట్టు తెలుస్తున్నది.కాగా, తుమ్మలకు మంత్రి పదవి ఇవ్వడాన్ని తప్పుపడుతూ రాజగోపాల్ తీవ్ర వ్యాఖ్యలు చేస్తుండగా పక్కనే ఉన్న ఓ వ్యక్తి ఇప్పుడు తుమ్మల మన పార్టీలో ఉన్నాడని గుర్తుచేశాడు. దాంతో నోరు జారినట్టు గ్రహించిన కోమటిరెడ్డి.. పొరపాటుగా అన్నానని చెప్పకుండా తన వ్యాఖ్య లను సమర్థించుకునే ప్రయత్నం చేశారు. 'అప్పుడు అక్కడనే ఉండె కదా..' అంటూ కవర్ చేయబోయారు.

# నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా

### : పాడి కౌశిక్ రెడ్డి

**హుజురాబాద్ :** బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దేశంలో ఎక్కడా లేని విధంగా కేసీఆర్ 2 లక్షల 2 వేల ఉద్యోగాలు ఇచ్చారని హుజురాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. ఇన్ని ఉద్యోగాలు దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇవ్వలేదు. ఒక వేళ ఇచ్చినట్లు నిరూపిస్తే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని కౌశిక్ రెడ్డి తేల్చిచెప్పారు. హుజురాబాద్లో కౌశిక్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.గత ప్రభుత్వ హయాంలో విడుదల చేసి నోటిఫికేషన్లకు సంబంధించిన 30 వేల ఉద్యోగాలకు నియామక పత్రాలు ఇచ్చి.. తామే వాటిని భర్తీ చేసినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటోంది. ఎవరికో పిల్లలు పుడితే నాకు పుట్టిర్రు అని ముద్దాడినట్టు కాంగ్రెసోళ్ల కథ ఉంది. 30 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఎప్పుడు ఇచ్చారు..? పరీక్షలు ఎప్పుడు నిర్వహించారు..? ఫలితాలు ఎప్పుడు ఇచ్చారు..? అని ప్రశ్నించారు. ఇవన్నీ బీఆర్ఎస్ హయాంలోనే జరిగాయని.. ఇది వాస్తవమని కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు.లక్ష మెజార్టీతో వినోద్ కుమార్ గెలుపు ఖాయం..కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ గెలవబోతోంది. లక్ష మెజార్టీతో బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్ గెలవబోతున్నారు. బీఆర్ఎస్ పార్టీకి అద్భుతమైన స్పందన వస్తోంది. రైతులు కేసీఆర్కు ఓటేస్తామంటున్నారు. కేసీఆర్ పాలనలో ఒక్క ఎకరం ఎండిందా..? రైతుబంధు రాకుండా ఉందా..? కరెంట్ రాకుండా ఉందా..? కేసీఆర్ దిగిపోగానే నీళ్లు, రైతుబంధు, కరెంట్ బంద్ అవుతాయా..? అని ప్రశ్నించారు. కేసీఆర్ కోసం రైతులు



ఏకమవుతున్నారు. బోయిన్పల్లి వినోద్ కుమార్కు రైతులు, యువత ఓటు వేయబోతున్నారు. ఏ రాష్ట్రంలోనైనా చూపిస్తే.. యువత, రైతులు కేసీఆర్ వైపు చూస్తున్నారు. పెన్షన్ దారులు కూడా కేసీఆర్కే ఓటు వేయాలని నిర్ణయించుకున్నారు అని పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు.

# ఓటీటీ మూవీలో నటించేందుకు నటీనటులకు అవకాశం



**మణుగూరు మార్చి 23, క్విక్ టుడే న్యూస్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిసర ప్రాంతాల్లో ఏప్రిల్ నెలలో సింగిల్ షెడ్యూల్లో నిర్మించబోతున్న చిత్రం ప్రొడక్షన్ నెంబర్ వన్ లో నటించుటకు హీరో హీరోయిన్, యువతి యువకులు మరియు అన్ని వయసుల వారు కావాలని ఓటీటీ మూవీ చిత్ర సమర్పకులు టీవీ రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. హీరో గా నటించే వ్యక్తి వయసు 26 అయి ఉండాలి, అలాగే హీరోయిన్ 23 సంవత్సరాలు వుండాలని తెలిపారు. అలాగే ఈనెల 25 నుండి 30 తారీఖు లోపు నటీనటులకు మణుగూరు మండలంలోని రామానుజవరం ప్రాంతంలో అడిషన్స్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఆడిషన్స్ లో పాల్గొను నటీనటులు ఉదయం 10 గంటల లోపు హాజరుకావాలని తెలిపారు పూర్తి వివరాల కోసం ఈ క్రిందినెంబర్లు.9550116052, 9392958465, సంప్రదించాలన్నారు.


# చిన్నారులను ఆశీర్వదించిన జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత



**బూర్గంపాడు మార్చి 23, క్విక్ టు డే న్యూస్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం, పినపాక పట్టి నగర్ గ్రామానికి చెందిన కొప్పుల రాము సుజాత దంపతుల కుమార్తెలు ట్విన్సీ మిన్ని, వారి కుమారుడు మిన్నుల ఓనీ, పంచ కట్టు అలంకరణ వేడుక కార్యక్రమం శనివారం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బూర్గంపాడు జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత చిన్నారులను ఆశీర్వదించారు. అలాగే వారి కుమారుడు మిన్ను ల పంచ కట్టు మహోత్సవం వేడుకలకు హాజరై చిన్నారులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. కార్యక్రమంలో స్థానిక మాజీ ఎంపీటీసీ శ్రీమతి తోట మల్ల సరిత , మరియు వారి బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు ఇవే చివరి ఎన్నికలు.. ఇక టీడీపీ ఉండదు..
# విజయసాయిరెడ్డి కీలక వ్యాఖ్యలు


**హైదరాబాద్ :** టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడికి ఇవే చివరి ఎన్నికలు అని వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి అన్నారు. ఈ ఎన్నికల తర్వాత చంద్రబాబు రాజకీయ జీవితం ముగుస్తుందని విమర్శించారు. నారా లోకేశ్ రాజకీయాలకు పనికిరాడని ఎద్దేవా చేశారు. ఇక టీడీపీ అనేది ఉండదని అన్నారు. నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం మండలం జొన్నవాడలోని శ్రీమల్లికార్జున స్వామి సమేత కామాక్షి తాగి ఆలయంలో విజయసాయి రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విజయసాయి రెడ్డి మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబుపై ధ్వజమెత్తారు.
బీజేపీతో ఏ పార్టీ పొత్తు పెట్టుకున్నా.. ఆ పార్టీ బీజేపీలో విలీనం కావాల్సిందేనని విజయ సాయి రెడ్డి ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ భవిష్యత్తు కూడా అంతే అని విమర్శించారు. బీజేపీలో విలీనం చేయడం తప్ప వారికి వేరే దారి లేదని అన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉండటం వల్లే ఆ పార్టీతో మంచి సంబంధాలు కొనసాగించామని తెలిపారు.
అప్పుడే రాష్ట్రానికి సంబంధించిన నిధులు తెచ్చుకునేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు.చంద్రబాబు చెబుతున్న అప్పుల లెక్కలను పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం లేదని విజయ సాయి రెడ్డి తెలిపారు. ఏ రాష్ట్రం కూడా పరిమితి మించి అప్పులు చేయదని వివరించారు. రాష్ట్రాన్ని అప్పుల్లో నింపారని చంద్రబాబు చేస్తున్న ఆరోపణల్లో నిజం లేదని అన్నారు. ప్రజలు అలాంటి అసత్య ప్రచారాలను నమ్మాల్సిన అవసరం లేదన్నారు. రాష్ట్రంలో దుష్ప్రచారం మొదలుపెట్టారని దుయ్యబట్టారు. ప్రజల గుండెల్లో వైసీపీ ఉందని.. ఐదేండ్లలో జగన్ వారి



మనసుల్లో నిలిచిపోయారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీనే గెలుస్తుందని స్పష్టం చేశారు.

# పీసీబీ మాజీ చైర్మన్ కన్నుమూత..
# భారత పర్యటనలో ఖాన్ పాత్ర మరువలేనిది

**హైదరాబాద్ :** పాకిస్థాన్ క్రికెట్‌లో తీవ్ర విషాదం నెలకొంది. ఆ దేశ క్రికెట్ బోర్డు మాజీ అధ్యక్షుడు శహర్యార్ ఖాన్ కన్నుమూశాడు. రెండు పర్యాయాలు పీసీబీ బాస్‌గా సేవలందించిన ఖాన్ శనివారం 89 ఏండ్ల వయసులో ప్రాణాలు విడిచాడు. దాంతో, పాక్ మాజీ ఆటగాళ్లు సంతాపం వ్యక్తం చేశారు. 'పీసీబీ తరఫున ఖాన్ కుటుంబానికి సానుభూతి తెలియజేస్తున్నా. ఆయన ఒక మంచి పరిపాలకుడు. పాకిస్థాన్ క్రికెట్‌కు నిబద్ధతతో సేవలందించాడు'
అని పీసీబీ ప్రస్తుత అధ్యక్షుడు మొహ్సిన్ నఖ్వీ ఓ పోస్ట్‌లో రాసుకొచ్చాడు.పాకిస్థాన్ క్రికెట్ బోర్డు అధ్యక్షుడిగానే కాదు పలు హోదాల్లోనూ శహర్యార్ ఖాన్ పనిచేశాడు. 2003 నుంచి 2006 మధ్య ఒకసారి, 2014 నుంచి 2017 మధ్య మరోసారి పీసీబీ చైర్మన్‌గా కొనసాగాడు. ఆ దేశ జాతీయ జట్టుకు మేనేజర్‌గా, పాక్ ప్రభుత్వంలో విదేశీ వ్యవహారాల సెక్రటరీగానూ ఖాన్ తన సేవలు అందించాడు. అంతేకాదు 1990లో పాక్ జట్టు చారిత్రాత్మక భారత పర్యటనలో ఖాన్ కీలక పాత్ర పోషించాడు. ఆ ఏడాది టీమిండియా, పాక్ రెండు టెస్టులు ఆడాయి. తొలి మ్యాచ్‌లో పాక్ గెలుపొందగా.. రెండో టెస్టులో భారత జట్టు 212 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. లాహోర్‌లో చనిపోయే సమయానికి అతడికి భార్య, నలుగురు పిల్లలు ఉన్నారు.



# బ్లాక్‌మెయిల్ చేస్తేనే టికెట్ ఇస్తారా? చంద్రబాబు, లోకేశ్‌ను నిలదీసిన టీడీపీ నేత

**హైదరాబాద్ :** పెనమలూరు టీడీపీలో కొత్త పంచాయితీ మొదలయ్యింది. పార్టీ కోసం కష్టపడిన వారికి కాకుండా బోడె ప్రసాద్‌కు టికెట్ ఇవ్వడం పట్ల చలసాని పండు (వెంకటేశ్వరరావు) కుమార్తె దేవినేని స్మిత అసమ్మతి గళం విప్పింది. చంద్రబాబు, నారా లోకేశ్ తమ కుటుంబాన్ని నమ్మించి మోసం చేశారని మండిపడింది. 2009లోనూ తన తండ్రిని ఓడించారని ఆవేదన వ్యక్తం చేశారు. సొంత పార్టీ నేతలే తన తండ్రికి వెన్నుపోటు పొడిచారని బాధపడింది.తన తండ్రి మరణం తర్వాత అండగా ఉంటామని అందరూ హామీ ఇచ్చారని.. మామగారు చనిపోయిన బాధలో ఉన్న రైతు ర్యాలీ చేపట్టానని దేవినేని స్మిత చెప్పారు. పార్టీ కోసం ఇంత చేసినా 2014, 2019 ఎన్నికల సమయంలోనూ తనకు టికెట్ ఇవ్వలేదని పేర్కొన్నారు. ఈసారి టికెట్ ఇస్తామని లోకేశ్ హామీ ఇచ్చారని తెలిపారు. చంద్రబాబు, లోకేశ్ మాటలు నమ్మి ఇంటింటికీ తిరిగి నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేశానని చెప్పారు. ఇప్పుడు బోడె ప్రసాద్‌కు టికెట్ ఎలా ఇస్తారని ప్రశ్నించారు. గ్రౌండ్ వర్క్ చేసింది తామైతే.. లాబీయింగ్ చేసినవాళ్లకు టికెట్లు ఎలా ఇస్తారని మండిపడ్డారు. టికెట్ ఎందుకు ఇవ్వలేదో కనీసం పిలిచి కూడా చంద్రబాబు తమకు చెప్పలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. టికెట్ ప్రకటన అనంతరం చంద్రబాబు, లోకేశ్ అపాయింట్‌మెంట్ కోసం ఎంతగానో ట్రై చేశామని.. వాట్సాప్‌లోనూ మెసేజ్‌లు పెట్టామని అయినప్పటికీ ఎలాంటి స్పందన లేదని అన్నారు.టికెట్ లేదంటే బోడె ప్రసాద్ ఏడ్చాడు.. బ్లాక్‌మెయిల్ చేశాడు.. మేం బోడేలా చేయలేదు కదా.. మాకు పార్టీ ఇచ్చే విలువ ఇదేనా అని టీడీపీ అధినేతను దేవినేని స్మిత ప్రశ్నించారు. బోడె ప్రసాద్‌లా బ్లాక్‌మెయిల్ చేసేవారికే టికెట్ ఇస్తారా? అని మండిపడ్డారు. నా వెనుక ఎవరూ లేరని.. ఆడపిల్లననే ఏడిపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు.



విలువ లేని పార్టీ కోసం తామెందుకు పనిచేయాలని మండిపడ్డారు. చంద్రబాబు సతీమణిలాగే మేం కూడా నిజం గెలవాలని కోరుకుంటున్నామని అన్నారు.

# కేజ్రీవాల్ అరెస్టుపై స్పందించిన జర్మనీ..
# ఆగ్రహం వ్యక్తం చేసిన భారత్

**ఢిల్లీ :** ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్టుపై జర్మనీ స్పందించింది. దీనిపై కేంద్రం ఆగ్రహం వ్యక్తం చేసింది. జర్మనీ ఎంబసి డిప్యూటీ చీఫ్ జార్జ్ ఎంజ్వీలర్‌ను విదేశాంగ శాఖ పిలిపించింది. ఈ సందర్భంగా అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇది దేశ అంతర్గత విషయంలో జోక్యం చేసుకోవడమేనంటూ తీవ్రంగా స్పందించింది. జర్మనీ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి వ్యాఖ్యలపై మండిపడింది. జర్మనీ చేసిన వ్యాఖ్యలను భారత న్యాయవ్యవస్థ స్వాతంత్ర్యానికి భంగం కలిగించేలా చూస్తున్నామని చెప్పింది.భారతదేశం పటిష్టమైన శాంతిభద్రతలను కలిగి ఉన్న దేశమని, ఈ విషయంలో చట్టం తన పని తాను చేసుకుంటుందని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. భారత్ ఒక ప్రజాస్వామ్య దేశమని.. న్యాయవ్యవస్థ స్వయంప్రతిపత్తి, కనీస ప్రజాస్వామ్య సూత్రాలు భారత్‌కు వర్తిస్తాయని జర్మనీ పేర్కొంది. అందరిలానే నిష్పక్షపాత, న్యాయబద్ధ విచారణకు కేజ్రీవాల్ అర్హుడని.. అరెస్టు చేయకుండా ఆయనను విచారించవచ్చని.. దోషిగా తేలనంత వరకు నేరం చేయనట్లే భావించాలనే సూత్రం కేజ్రీవాల్‌కు వర్తిస్తుందని జర్మనీ ఢిల్లీ సీఎం అరెస్టుపై ప్రకటన విడుదల చేసింది. దీనిపై భారత ఆగ్రహం వ్యక్తం చేసింది.ఢిల్లీ మద్యం పాలసీ కేసులో గురువారం ఈడీ సీఎంను అరెస్టు చేసిన విషయం తెలిసిందే.



## నల్గొండ, భువనగిరి స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసిన బీఆర్ఎస్.. పోటీలో ఉన్నదెవరంటే..?



**హైదరాబాద్ :**భారత రాష్ట్ర సమితి మరో రెండు పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. నల్గొండ నుంచి కంచర్ల కృష్ణారెడ్డి పేరును ప్రకటించింది. ఇక భువనగిరి నియోజకవర్గ అభ్యర్థిగా నుంచి క్యామ మల్లేశ్ పేర్లను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫైనల్ చేశారు. ఇవాళ బీఆర్ఎస్ పార్టీ మూడు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి మాజీ మంత్రి, ఎమ్మెల్యే తిగుళ్ల పద్మారావు గౌడ్ పేరును కేసీఆర్ ప్రకటించారు. శాసన సభ్యులు ప్రజాప్రతినిధులు, ఇతర ముఖ్యనేతలతో జరిగిన సమావేశంలో చర్చించి అందరి అభిప్రాయం సేకరించిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నారు. అందరి ఏకాభిప్రాయం మేరకు ముగ్గురు అభ్యర్థులను బరిలోకి దింపాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్ణయించారు.రాష్ట్రంలోని 17 పార్లమెంట్ స్థానాలకు బీఆర్ఎస్ పార్టీ 16 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. ఇంకా హైదరాబాద్ పార్లమెంట్‌కు అభ్యర్థిని ప్రకటించాలి ఉంది. నాగర్‌కర్నూల్ నుంచి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, మెదక్ నుంచి వెంకట్రామిరెడ్డి, మహబూబ్‌నగర్ నుంచి మన్నె శ్రీనివాస్ రెడ్డి, కరీంనగర్ నుంచి వినోద్ కుమార్, పెద్దపల్లి నుంచి కొప్పుల ఈశ్వర్, జహీరాబాద్ నుంచి గాలి అనిల్ కుమార్, ఖమ్మం నుంచి నామా నాగేశ్వర్ రావు, చేవెళ్ల నుంచి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మహబూబాబాద్ నుంచి మాలోత్ కవిత, మల్కాజ్‌గిరి నుంచి రాగిడి లక్ష్మారెడ్డి, ఆదిలాబాద్ నుంచి ఆత్రం సక్కు, నిజామాబాద్ నుంచి బాజిరెడ్డి గోవర్ధన్, వరంగల్ నుంచి కడియం కావ్య బరిలో ఉన్నారు.

## హోటల్‌లో వ్యభిచారం రాకెట్ నిర్వహిస్తున్న పోలీస్ అధికారి
### కొడుకు.. అరెస్ట్ చేసిన పోలీసులు

**ముంబై:** పోలీస్ అధికారి కుమారుడు ఒక హోటల్‌లో వ్యభిచారం రాకెట్ నిర్వహిస్తున్నాడు. ఈ విషయం తెలుసుకున్న క్రైమ్ బ్రాంచ్ పోలీసులు విటులుగా నటించారు. డబ్బులు తీసుకున్న పోలీస్ అధికారి కొడుకుతోపాటు వ్యభిచార దందాలో అతడికి సహకరిస్తున్న మహిళను అరెస్ట్ చేశారు.




ముగ్గురు మహిళలకు విముక్తి కల్పించారు. మహారాష్ట్రలోని థానేలో ఈ సంఘటన జరిగింది. విశ్వాస్ వెజ్ హోటల్‌లో వ్యభిచారం రాకెట్ నిర్వహిస్తున్నట్లు పోలీసులకు తెలిసింది. మార్చి 21న ఒక ఏజెంట్ కొందరు మహిళలను ఆ హోటల్‌కు తీసుకువస్తున్నట్లు సమాచారం అందింది.కాగా, క్రైమ్ బ్రాంచ్‌లోని యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ సెల్ పోలీసులు రంగంలోకి దిగారు. ఒక పోలీస్ విటుడిగా నటించాడు. శాంతాక్రూజ్‌లో నివసిస్తున్న అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ కుమారుడైన అశ్విన్ కదమ్‌తో రూ.15,000కు డీల్ కుదుర్చుకున్నాడు. ఆ డబ్బు తీసుకున్న అతడ్ని పోలీసులు అరెస్ట్ చేశారు. వ్యభిచార రాకెట్‌పై దర్యాప్తు చేయగా 31 ఏళ్ల కృతికా లాడ్ అనే మహిళ అతడికి సహకరిస్తున్నట్లు పోలీసులు తెలుసుకున్నారు. దీంతో శుక్రవారం ఆమెను అరెస్ట్ చేశారు.మరోవైపు వ్యభిచార కూపం నుంచి ముగ్గురు మహిళలను పోలీసులు రక్షించారు. సెక్స్ రాకెట్ నిర్వహిస్తున్న పోలీస్ అధికారి కుమారుడు, అతడికి సహకరిస్తున్న మహిళపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మోర్బీ వంతెన కేసు.. ఒరేవా గ్రూప్ ఎండీకి సుప్రీంకోర్టులో ఊరట..



**హైదరాబాద్ :**ఒరేవా గ్రూప్ ఎండీ జైసుఖ్ పటేల్‌కు సుప్రీంకోర్టులో ఊరట కలిగింది. మోర్బీ వంతెన కూలిన ఘటనలో ఆయన కఠిన షరతులతో విడుదల చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. 2022 అక్టోబర్ నాటి వంతెన కూలిన ఘటనలో 135 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఒరేవా గ్రూప్ సంస్థ 2008 నుంచి వంతెన నిర్వహణ బాధ్యతలు నిర్వహిస్తున్నది. వంతెన పునరుద్ధరణ పనుల తర్వాత 2022లో దీపావళి పండుగ నేపథ్యంలో పౌరులను వంతెనపైకి అనుమతించింది. వంతెన పునః ప్రారంభానికి ముందు జైసుఖ్ పటేల్ మీడియా సమావేశం నిర్వహించారు.వంతెన ప్రారంభానికి ముందు వంతెన మరమ్మతు పనులు సక్రమంగా జరిగాయా? లేదా? తేల్చేందుకు సర్టిఫికెట్ తీసుకోవాల్సి ఉన్నా.. ఆయన తీసుకోలేదు. ఘటన అనంతరం ఆయనను పోలీసులు అరెస్టు చేశారు. పటేల్ 14 నెలలుగా జైలులో ఉన్నారు. కేసులో సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. జస్టిస్ అభయ్ ఓకా, ఉజ్జల్ భుయాన్ ధర్మాసనం బాధితుడి తరఫున వాదనలు పరిగణలోకి తీసుకున్నది. వారం రోజుల్లోగా పటేల్‌ను మోర్బి కోర్టులో హాజరుపర్చాలని ఆదేశించిన సుప్రీంకోర్టు, విచారణ పెండింగ్‌లో ఈ అంశంపై ప్రభుత్వ న్యాయవాది వాదనలు విన్న తర్వాత 'కఠినమైన షరతులతో' ఆయనను బెయిల్ పై విడుదల చేయడానికి ట్రయల్ కోర్టుకు అనుమతించింది.

## ఆరేళ్ల బాలికపై అత్యాచారం చేసి హత్య.. నిందితుడికి
### మరణశిక్ష, తల్లికి జైలు శిక్ష

**ముంబై:** ఆరేళ్ల బాలికపై అత్యాచారానికి పాల్పడి దారుణంగా హత్య చేసిన నిందితుడికి కోర్టు మరణశిక్ష విధించింది. నిందితుడ్ని కాపాడేందుకు ప్రయత్నించిన అతడి తల్లికి ఏడేళ్లు జైలు శిక్ష విధించింది. మహారాష్ట్రలోని పూణే జిల్లాలో ఈ సంఘటన జరిగింది. 2022 ఆగస్ట్‌లో మావల్ తాలూకాలోని కమ్‌షెట్ ప్రాంతానికి చెందిన 24 ఏళ్ల వ్యక్తి ఒక ఇంటి ప్రాంగణంలో



ఆడుకుంటున్న ఆరేళ్ల బాలికను కిడ్నాప్ చేశాడు. తన ఇంట్లోకి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. అనంతరం కత్తితో గొంతు కోసి ఆ చిన్నారిని హత్య చేశాడు. ఇంటి వెనుక చెట్టు కింద గొయ్యి తీసి మృతదేహాన్ని పాతిపెట్టాడు.కాగా, బాలిక అదృశ్యంపై తల్లిదండ్రులు ఫిర్యాదు చేయడంతో పోలీసులు దర్యాప్తు చేశారు. నిందితుడి ఇంటి వెనుక పాతిపెట్టిన బాలిక మృతదేహాన్ని గుర్తించారు. నిందితుడితోపాటు అతడి దుస్తులు దాచి కాపాడేందుకు ప్రయత్నించిన తల్లిని కూడా పోలీసులు అరెస్ట్ చేశారు.మరోవైపు 2022 అక్టోబర్‌లో ఈ కేసుపై విచారణను స్థానిక కోర్టు చేపట్టింది.

# ఫ్యూయల్ పంప్ మోటార్‌లో సమస్యలు.. బాలెనో, వ్యాగన్ ఆర్ కార్ల రీకాల్



**న్యూఢిల్లీ :** బాలెనో, వ్యాగన్‌ఆర్ మాడళ్లకు చెందిన 16 వేల యూనిట్లను రీకాల్ చేస్తున్నట్లు మారుతి సుజుకీ ప్రకటించింది.
ఫ్యూయల్ పంప్ మోటార్‌కు సంబంధించి తలెత్తిన సమస్యను పరిష్కరించాలనే ఉద్దేశంతో జూలై 30, 2019 నుంచి నవంబర్ 1, 2019 వరకు తయారైన 11,851 యూనిట్ల బాలెనో, 4,190 యూనిట్ల వ్యాగన్‌ఆర్ మాడళ్లను వెనక్కి పిలిపిస్తున్నట్లు తెలిపింది.

# తగ్గిన బంగారం ధర.. కిలో వెండి రేటూ రూ.760 డౌన్ బంగారం ధరలు పడుతూ..



**న్యూఢిల్లీ :** బంగారం ధరలు పడుతూ.. లేస్తూ.. సాగుతున్నాయి. గురువారం రికార్డు స్థాయికి చేరిన రేట్లు.. శుక్రవారం అక్కడి నుంచి దిగజారాయి. ఈ క్రమంలోనే ఢిల్లీ స్పాట్ మార్కెట్‌లో 24 క్యారెట్ పుత్తడి 10 గ్రాములు రూ.875 తగ్గి రూ.66,575 వద్ద స్థిరపడింది. హైదరాబాద్‌లోనూ తులం రూ.490 పడిపోయి రూ.66,930 వద్ద నిలిచింది.
దేశ రాజధానిలో మునుపెన్నడూ లేనివిధంగా గురువారం తులం పసిడి ధర రూ.1,130 ఎగబాకి రూ.67,450 వద్దకు చేరిన విషయం తెలిసిందే. ఇదిలావుంటే అంతర్జాతీయ మార్కెట్‌లోనూ ఔన్సు బంగారం 35 డాలర్లు దిగి 2,167 వద్ద ఉన్నది. ఇక వెండి విషయానికొస్తే.. ఢిల్లీలో కిలో ధర రూ.760 పతనమై రూ.76,990కు పరిమితమైంది. హైదరాబాద్‌లో ఏకంగా రూ.2000 క్షీణించి రూ.76,500లకు తగ్గింది. గ్లోబల్ మార్కెట్‌లోనూ ఔన్సు 24.45 డాలర్లుగానే ఉన్నది. అటు ఫ్యూచర్ మార్కెట్‌లోనూ పసిడికి స్వల్పంగా ఆదరణ పడిపోయింది.

# లోక్‌సభ ఎన్నికల పోటీ నుంచి తప్పుకున్న బీజేపీ మహిళా ఎంపీ.. వ్యక్తిగత కారణమని వెల్లడి




**అహ్మదాబాద్:** బీజేపీకి చెందిన మహిళా ఎంపీ లోక్‌సభ ఎన్నికల పోటీ నుంచి తప్పుకున్నారు. వ్యక్తిగత కారణాలతో పోటీ నుంచి విరమించుకుంటున్నట్లు శనివారం వెల్లడించారు. గుజరాత్‌లోని వడోదరకు చెందిన బీజేపీ ఎంపీ రంజన్‌బెన్ ధనంజయ్ భట్‌ను తిరిగి ఆ స్థానం నుంచి రెండోసారి పోటీకి దించాలని బీజేపీ భావించింది. వడోదర అభ్యర్థిగా ఆమె పేరును ప్రకటించింది. అయితే ఆమెను మరోసారి పోటీకి దించడంపై బీజేపీలో వ్యతిరేకత వ్యక్తమైంది. మే 7న పోలింగ్ జరిగే వడోదర లోక్‌సభ స్థానం నుంచి భట్‌ను తిరిగి నామినేట్ చేయడంపై విమర్శలు వెల్లువెత్తాయి. బీజేపీ తీసుకున్న నిర్ణయాన్ని విమర్శిస్తూ బ్యానర్లు వెలిశాయి.కాగా, ఈ పరిణామాల నేపథ్యంలో బీజేపీ ఎంపీ రంజన్‌బెన్ భట్ అనుహ్య నిర్ణయం తీసుకున్నారు. లోక్‌సభ ఎన్నికల పోటీ నుంచి తాను తప్పుకుంటున్నట్లు చెప్పారు. వ్యక్తిగత కారణాల వల్ల పోటీకి సుముఖంగా లేనని పేర్కొన్నారు. శనివారం ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు.మరోవైపు మొత్తం 543 లోక్‌సభ స్థానాలకు ఏడు దశల్లో ఎన్నికలు జరుగనున్నాయి. ఏప్రిల్ 19 నుంచి జూన్ 1 వరకు ఓటింగ్ నిర్వహించనున్నారు. జూన్ 4న ఓట్లు లెక్కించి ఫలితాలు వెల్లడిస్తారు.

# మంగళగిరి అభివృద్ధిపై ఎమ్మెల్యే ఆర్కే కీలక వ్యాఖ్యలు..



**హైదరాబాద్ :** ఏపీలో అధికారిక వైసీపీని ఓడించాలని ప్రతిపక్షాలు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ క్రమంలోనే టీడీపీ-జనసేన-బీజేపీ ఒక్కటై కూటమిగా వైసీపీపై పోటీకి దిగుతున్నాయి. ఈ క్రమంలో వాళ్లకు దొరికిన ప్రతి ఛాన్స్‌ను వినియోగించుకుంటూ జగన్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు. అయితే ఎవరెన్ని కుట్రలు చేసినా ఏపీలో మళ్లీ వైసీపీ అధికారంలోకి వస్తుందని మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. మంగళగిరిలో ఆయన మీడియాతో మాట్లాడారు.జగన్ మళ్లీ సీఎం కాబోతున్నారని ఎమ్మెల్యే ఆర్కే ధీమా వ్యక్తం చేశారు. మంగళగిరి అభివృద్దిపై టీడీపీ నేతలు చేస్తున్న ఆరోపణలు అన్నీ అవాస్తవాలే అని ఆయన స్పష్టం చేశారు. ప్రతిపక్ష నేతలు చెబుతున్నట్లుగా మంగళగిరి అభివృద్దిపై బహిరంగ చర్చ అవసరమే లేదని ఆయన అభిప్రాయపడ్డారు. అక్కడ జరిగిన అభివృద్ధి గురించి ఏ వీధిలోకి వెళ్లినా సరే ప్రజలే చెబుతారని స్పష్టం చేశారు.


# పి. గన్నవరం సీటు జనసేనకే.. అభ్యర్థిగా మాజీ పోలీస్ అధికారి



**అమరావతి :** ఏపీలో టికెట్ల లొల్లి కొనసాగుతుంది. కూటమి పొత్తుల్లో భాగంగా ప్రకటించిన అభ్యర్థులపై పలు చోట్ల అభ్యంతరాలు వస్తుండడంతో అభ్యర్థులను మార్చి మరొకరికి అవకాశాలు కల్పిస్తున్నారు. తాజాగా పి.గన్నవరం సీటును టీడీపీ జనసేన కు కేటాయించింది. జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ వెంటనే అభ్యర్థిగా గిడ్డి సత్యనారాయణ పేరును ప్రకటించారు.
ఈయన హైదరాబాద్‌లో పోలీసు అధికారిగా పనిచేశారు. జనసేనలో చేరిన రెండు నెలల్లోనే ఆయనకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించారు.గతంలో ఈ సీటును టీడీపీ దక్కించుకోగా మొదటిలిస్టులోనే అభ్యర్థిగా సరిపెల్ల రాజేశ్ పేరును చంద్రబాబు ప్రకటించారు. ఆయన అభ్యర్థిత్వంపై టీడీపీ శ్రేణుల నుంచి అసంతృప్తి వ్యక్తం అవుతుండడంతో ఆ సీటును జనసేనకు కేటాయించారు. ప్రస్తుతం పొత్తులో భాగంగా జనసేనకు 21 సీట్లు కేటాయించగా పి.గన్నవరం సీటు కేటాయింపుతో ఆ సంఖ్య 22కు చేరుకుంది .

# అయ్యయ్యో రూపాయి.. ఒక్కరోజే 48 పైసలు దిగజారి ఆల్‌టైమ్ కనిష్ఠానికి దేశీయ కరెన్సీ

**ముంబై :** ఫారెక్స్ మార్కెట్‌లో రూపాయి విలవిల్లాడిపోయింది. శుక్రవారం ట్రేడింగ్‌లో డాలర్‌తో పోల్చితే దేశీయ కరెన్సీ మారకం విలువ ఆల్‌టైమ్ కనిష్ఠానికి క్షీణించింది మరి. ఈ ఒక్కరోజే ఏకంగా 48 పైసలు దిగజారి మునుపెన్నడూ లేనివిధంగా 83.61 వద్ద నిలిచింది. వరుస నష్టాల నుంచి కాస్త కోలుకున్నదనుకునేలోపే.. మళ్లీ భారీ నష్టాన్ని చవిచూసింది. 8 రోజులపాటు ఏకధాటిగా దిగజారిన రూపాయి మారకం విలువ గురువారం 6 పైసలు పెరిగి ఊపిరి పీల్చుకున్న విషయం తెలిసిందే. అయితే డాలర్ ముందు నిలబడలేక తిరిగి 48 పైసలు కోల్పోయింది. ఒకానొక దశలోనైతే 52 పైసలు నష్టపోయి 83.65 వద్దకు దిగి ఆల్‌టైమ్ ఇంట్రా-డే కనిష్ఠాన్ని నమోదు చేసింది. ఈ క్రమంలో దేశం నుంచి తరలిపోతున్న విదేశీ పెట్టుబడులు.. మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయన్న అభిప్రాయాలు ఫారెక్స్ ట్రేడర్ల నుంచి వ్యక్తమవుతున్నాయి.కాగా, గత ఏడాది డిసెంబర్ 13న డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ 83.40 స్థాయిని చేరి జీవనకాల కనిష్ఠాన్ని సృష్టించింది. ఆ తర్వాత ఇప్పుడే ఆ స్థాయిని దాటి రూపీ నష్టాలను మూటగట్టుకున్నది. నిజానికి ఉదయం ఆరంభంలో లాభాల్లో ట్రేడై ఆకట్టుకున్న రూపీ.. సమయం గడుస్తున్నకొద్దీ పతనం దిశగానే పయనించింది. ఇదిలావుంటే రూపాయి విలువ ఇలాగే పడిపోతే దేశ ఆర్థిక వ్యవస్థపై ఆ ప్రభావం తీవ్రస్థాయిలో ఉంటుందన్న ఆందోళనలు గట్టిగా వినిపిస్తున్నాయిప్పుడు. విదేశాల నుంచి దేశంలోకి దిగుమతయ్యే వస్తూత్పత్తులు, సేవలు ఖరీదెక్కుతాయని, ఇది ద్రవ్యోల్బణానికి దారితీయగలదంటున్నారు. ఇదే



జరిగితే ఇప్పటికే వడ్డీరేట్లను అధిక స్థాయిలోనే ఉంచుతున్న ఆర్బీఐ.. మరికొంత కాలం కోతల జోలికి పోదని, అప్పుడు రుణ భారం పెరిగి అన్ని రంగాలు కుదేలవుతాయన్న అంచనాలున్నాయి.

# జూన్‌లో బజాజ్ సీఎన్‌జీ బైక్‌లు.. దేశంలోనే తొలిసారి

**న్యూఢిల్లీ :** వాహనదారులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సీఎన్‌జీ బైకులు రాబోతున్నాయి. దేశంలోనే తొలిసారిగా తాము రూపొందించిన సీఎన్‌జీ ద్విచక్ర వాహనాలను ఈ ఏడాది జూన్‌లో ఆవిష్కరించనున్నట్లు బజాజ్ ఆటో మేనేజింగ్ డైరెక్టర్ రాజీవ్ బజాజ్ వెల్లడించారు. శుక్రవారం పుణె పింప్రీ చించోడ్‌లోని సిల్ డెవలప్‌మెంట్ కోసం ఉద్దేశించిన బజాజ్ బియాండ్ కార్యక్రమాన్ని బజాజ్ ఎలక్ట్రికల్స్ సంస్థ సీఎండీ శేఖర్ బజాజ్, బజాజ్ ఆటో సీఎండీ నీరజ్ బజాజ్‌లతో కలిసి రాజీవ్ బజాజ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా రాజీవ్ బజాజ్ మాట్లాడుతూ.. ప్రస్తుతం ఈ బైక్ టెస్టింగ్ దశలో ఉన్నదని, వచ్చే మూడు నెలల్లో దేశీయ మార్కెట్లోకి విడుదల చేయడానికి చర్యలను వేగవంతం చేసినట్లు చెప్పారు. సీఎన్‌జీ వాహనాలను వినియోగించడంతో పర్యావరణానికి ఎంతో మేలు కలుగుతున్నదన్నారు. ప్రస్తుతం దేశంలో 60 శాతం ఆటోలు సీఎన్‌జీతోనే నడుస్తున్నాయని, తద్వారా వాతావరణ కాలుష్యం తగ్గుతుండటం ఇది మంచి పరిణామమన్నారు.ఇదే కోవలో తాము




ద్విచక్ర వాహనాన్ని రూపొందించేందుకు ప్రయత్నించామని, కార్లు, ఆటోల్లో సీఎన్‌జీ సిలిండర్ పెట్టేందుకు చోటు ఉంటుందని, కానీ బైకుకు సిలిండర్ ఏ చోట పెడితే బాగుంటుందన్న అంశంపై అనేక సవాళ్లను ఎదుర్కొవాల్సి వచ్చిందన్నారు. ఈ బైకు ధర రూ.70 వేల నుంచి 80 వేల స్థాయిలో ఉంటుందని ఆయన సూచనప్రాయంగా చెప్పారు.

ఐదేండ్లల్లో సిల్ డెవలప్‌మెంట్‌పై 5 వేల కోట్లురాబోయే ఐదేండ్లలో సిల్ డెవలప్‌మెంట్ కోసం రూ. 5 వేల కోట్లు ఖర్చు చేయనున్నట్లు బజాజ్ సంస్థ ప్రకటించింది. బజాజ్ బియాండ్ పేరుతో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కింద ఆయా మొత్తాన్ని నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని సంస్థ వర్గాలు ప్రకటించాయి. ఈ ఐదేండ్లలో దేశవ్యాప్తంగా 2 కోట్ల మంది యువతకు నైపుణ్య అభివృద్ధి శిక్షణను ఇవ్వనున్నట్లు సంస్థ ప్రకటించింది.జాతీయంగా నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చేందుకు సీఐఐ రాహుల్ బజాజ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ సిల్స్‌ను ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా బజాజ్ సంస్థల ప్రతినిధులు ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. ఈ శిక్షణ కేంద్రాల్లో శిక్షణ పొందినవారు బజాజ్‌తోపాటు ఏ కంపెనీలోనైనా ఉద్యోగాలు పొందవచ్చు అన్నారు. అనంతరం పుణెలోని సింబాయాసిస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఏర్పాటు చేసిన బజాజ్ ఇంజనీరింగ్ సిల్స్ ట్రైనింగ్ (బెస్ట్) సెంటర్‌ను రాజీవ్ బజాజ్ ప్రారంభించారు.

# ఏఐ బ్యాక్డ్ కెమెరా ఫీచర్లతో శాంసంగ్ లాప్‌టాప్ గెలాక్సీ బుక్ 4.. ధరెంతో తెలుసా..!

**న్యూఢిల్లీ :** దక్షిణ కొరియా ఎలక్ట్రానిక్స్ మేజర్ శాంసంగ్ తన శాంసంగ్ గెలాక్సీ బుక్ 4 ( లాప్‌టాప్‌ను భారత్ మార్కెట్లో ఆవిష్కరించింది. 15.6-అంగుళాల ఫుల్ హెచ్డీ ఎల్ఈడీ స్క్రీన్ గల ఈ లాప్‌టాప్..రెండు రంగుల వేరియంట్లలో లభిస్తుంది. గత నెలలో శాంసంగ్ గెలాక్సీ బుక్ 4 ప్రో శాంసంగ్ గెలాక్సీ బుక్ 4 360 360), శాంసంగ్ గెలాక్సీ బుక్ 4 ప్రో 360 లాప్‌టాప్‌లను ఆవిష్కరించింది. ఫోటో రీమాస్టరింగ్ లేదా వీడియో ఎడిటింగ్ వంటి పలు టాస్క్‌ల నిర్వహణకు ఏఐ-బ్యాక్డ్ ఫీచర్లు ఉన్నాయి.శాంసంగ్ వెబ్‌సైట్‌లో లిస్టింగ్ ప్రకారం శాంసంగ్ గెలాక్సీ బుక్ 4 లాప్‌టాప్ 8జీబీ ర్యామ్ విత్ ఇంటెల్ కోర్ 5 సీపీయూ ప్రాసెసర్ ధర రూ.70,990, 16 జీబీ ర్యామ్ విత్ ఇంటెల్ కోర్ 5 సీపీయూ ప్రాసెసర్ గల లాప్‌టాప్ ధర రూ.75,990 పలుకుతుంది. ఇంటెల్ కోర్ 7 సీపీయూ గల శాంసంగ్ గెలాక్సీ బుక్ 4 లాప్‌టాప్ విత్ 16 జీబీ ర్యామ్ ధర రూ.85,990 పలుకుతుంది. అన్ని వేరియంట్ల లాప్‌టాప్‌లు గ్రే, సిల్వర్ కలర్ ఆప్షన్లలో లభిస్తాయి. శాంసంగ్ ఇండియా వెబసైట్, లీడింగ్ ఆన్‌లైన్ స్టోర్లు, సెలెక్టెడ్ రిటైల్ స్టోర్లలో ఈ లాప్‌టాప్‌లు లభిస్తాయి.కస్టమర్లకు సెలెక్టెడ్ బ్యాంక్ క్రెడిట్/




డెబిట్ కార్డుల ద్వారా కొనుగోలు చేసిన వారికి రూ.5000 వరకు క్యాష్ బ్యాక్ లేదా రూ.4000 విలువైన అప్ గ్రేడ్ బోనస్, విద్యా ర్థులకు అదనంగా 10 శాతం డిస్కౌంట్ అందుతుంది. కొనుగోలు దారులు 24 నెలల పాటు నో-కాస్ట్ ఈఎంఐ ఆప్షన్ ఎంచుకోవచ్చు.శాంసంగ్ గెలాక్సీ బుక్ 4 లాప్‌టాప్ 15.6-అంగుళాల ఫుల్-హెచ్డీ (1,920 1,080 పిక్సెల్స్) ఎల్ఈడీ యాంటీ గ్లేర్ స్క్రీన్ కలిగి ఉంటుంది. ఇంటెల్ కోర్ 7 ప్రాసెసర్ 150యూ సీపీయూ విత్ 16 జీబీ ర్యామ్ విత్ 512 జీబీ ఎన్వీఎంఈ ఎస్ఎస్డీ స్టోరేజీ కెపాసిటీ కలిగి ఉంటుంది. ఈ స్టోరేజీ కెపాసిటీని ఒక టిగా బైట్ వరకూ పెంచుకోవచ్చు. ఈ లాప్‌టాప్‌లో విండోస్ 11 హెూం వర్షన్ ప్రీ-ఇన్‌స్టల్ చేయొచ్చు.శాంసంగ్ గెలాక్సీ బుక్ 4 లాప్‌టాప్‌లో ఏఐ-బ్యాక్డ్ ఫోటో రీమాస్టర్ టూల్ ఉంటుంది. ఇది పాత ఫోటోలను రీస్టోర్ చేయడానికి, తక్కువ క్వాలిటీ గల ఫోటోలను డెవలప్ చేయడానికి, అనవసర లైట్, షేడ్ తొలగించడానికి ఫోటో రీమాస్టర్ టూల్ ఉపకరిస్తుంది. ఇందులో ఇన్ బిల్ట్ గెలాక్సీ వీడియో ఎడిటర్ ఉంటుంది.శాంసంగ్ గెలాక్సీ బుక్ 4 లాప్‌టాప్‌తోపాటు మెరుగైన వెబ్ కామ్ క్వాలిటీ కోసం కెమెరాగా శాంసంగ్ గెలాక్సీ స్మార్ట్ ఫోన్లను వాడొచ్చు.
ఇందులో 720పీ ఇన్ బిల్ట్ కెమెరాకు బదులు శాంసంగ్ గెలాక్సీ స్మార్ట్ ఫోన్ పై గల కెమెరా సెన్సర్ ను వెబ్ కామ్ గా వాడతారు.శాంసంగ్ గెలాక్సీ బుక్ 4 లాప్ టాప్ 45 వాట్ల చార్జింగ్ మద్దతుతో 54డబ్ల్యూహెచ్ బ్యా టరీ ఉంటుంది. ఈ లాప్ టాప్ వై-ఫై 6, బ్లూటూత్ 5.2 కనెక్టివిటీ కలిగి ఉంటుంది. సెక్యూరిటీ కోసం ఫింగర్ ప్రింట్ రీడర్ కూడా ఉంటది.

# ఉల్లి ఎగుమతులపై నిషేధాన్ని పొడిగించిన కేంద్రం..

**హైదరాబాద్ :** ఉల్లి ఎగుమతులపై నిషేధాన్ని కేంద్రం పొడిగించింది. గతేడాది డిసెంబర్‌లో మార్చి 31 వరకు నిషేధం విధించిన విషయం తెలిసిందే. ప్రపంచంలోనే అతిపెద్ద ఎగుమతిదారుల భారత్ ఉన్నది. ఎగుమతి నిషేధం విధించినప్పటి నుంచి స్థానిక ధరలు సగానికి పడిపోయాయి. ఈ సీజన్‌లో తాజాగా ఉత్పత్తులను సరఫరా చేయడంతో దాన్ని తొలగిస్తామని వ్యాపారులు ఊహించారు. తాజాగా మరోసారి ఎగుమతులపై నిషేధం విధించింది.తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు నిషేధం అమలులో ఉంటుందని కేంద్రం పేర్కొంది. అయితే, కేంద్రం నిర్ణయంపై వ్యాపారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కేంద్రం నిర్ణయం ఆశ్చర్యకరంగా ఉందని.. కొత్త పంటతో సరఫరా పెరిగినా నిషేధం విధించడం సరికాదని ముంబయికి చెందిన ఓ కంపెనీ అధికారి పేర్కొన్నారు. అత్యధికంగా ఉల్లిని ఉత్పత్తి చేసే మహారాష్ట్రలోని కొన్ని హెూల్‌సేల్ మార్కెట్లలో ఉల్లి ధరలు డిసెంబర్‌లో 100 కిలోలకు రూ.4,500 నుంచి రూ.1,200 పడిపోయాయి.ఏప్రిల్ 19 నుంచి ఏడు వారాల పాటు దేశంలో సాధారణ ఎన్నికలు జరగనున్నాయి. బంగ్లాదేశ్, మలేషియా, నేపాల్, యూఏఈ దేశాలు భారత్ నుంచి ఆధారపడుతాయి.



# ధరల అదుపులో నేతల విఫలం !

ఓ వైపు రోజురోజుకూ నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. బియ్యం ధరలను నియంత్రించే వారు లేకుండా పోయారు. క్రమంగా మళ్లీ వంటనూనెల ధరలు పెగుతున్నాయి. ఉల్లిపాయల ధరలు రిటైల్‌లో 30 నుంచి 40 వరకు పలుకుతున్నాయి. శక్కర, పప్పుల ధరలు కూడా సామాన్యలకు అందకుండా పోతున్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్వాకం వల్ల ధరలు అదుపు కావడం లేదు. ధరలను అదుపుచేసే వ్యవస్థ తమ చేతుల్లో లేదన్న రీతిలో ప్రభుత్వాలు ముందుకు సాగుతున్నాయి. గృహనిర్మాణ రంగం సామాన్యులకు అందుబాటులో లేకుండా పోయింది. దీనిని అదుపు చేసేలా స్టీల్, సిమెంట్ ఇతర గృహనిర్మాణ రంగ వస్తువుల ధరలను అదుపు చేయలేకపోతున్నారు. ప్రజలు ఎన్నికల సమయంలో ఈ అంశాలను ఎజెండా చేసుకుని నేతలను నిలదీయాల్సిన అవసరంఉంది. నేతల మాటల ప్రలోభాలకు, డబ్బులకు లొంగితే వారు మనపై స్వారీ చేస్తారని తేలిపోయింది. అందువల్ల ఉచిత పథకాలకు లొంగరాదు. వారిచ్చే డబ్బులకు లొంగరాదు. ప్రజలు ఏం కోరుకుంటున్నారో వాటిపై చర్చించాలి. ధరల నియంత్రణ ఎవరి చేతుల్లో ఉందో అడగాలి. ఎందుకు ధరలను నియంత్రించలేక పోతున్నారో ప్రశ్నించాలి. ఇప్పుడు పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలను కేంద్ర ప్రభుత్వం పెంచుతూ వచ్చింది. అచ్చేదిన్ పోయాయన్నట్లుగా కేంద్రం వ్యవహరిస్తోంది. అయితే ఎన్నికలకు ముందు గ్యాస్ ధరలను తగ్గించి మోడీ ఓట్లకు గాలం వేశారు. గత పదేళ్లలో వంటగ్యాస్ ధర తరచూ పెరగడంతో సామాన్య, మధ్య తరగతి కుటుంబాలను ఆందోళన పరుస్తున్నాయి. ఈ పెరుగుదలతో ఇక వంటింట్లోకి వెళ్లాలంటే గృహిణులు భయపడే పరిస్థితులు దాపురించాయి. గ్యాస్ పేలుతుందో ఏమో అని మహిళలు కలవరిస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్ సబ్సిడీ ఇస్తున్నా అది కొందరికి మాత్రమే అందుతోంది. ఇంతటి భయంకర పరిస్థితులు గతంలో ఎప్పుడూ లేవు. నిజానికి ధరలు తగ్గించడమెలా..ఖర్చులు తగ్గించుకోవడమెలా అన్నది పాలకులు ఆలోచన చేయడం లేదు. తమ ఖర్చులను పైసా కూడా తగ్గించుకోకుండా విలాసాలకు అలవాటు పడ్డ పాలకులు ఉన్నంతకాలం గ్యాస్, పెట్రో ధరలు పెరుగుతూనే ఉంటాయి. ఏ మాత్రం భవిష్యత్ ఆలోచన లేని పాలకలు ప్రజలకు గుదిబండగా మారారు. ప్రజల నుంచి వసూలుల చేసిన పన్నులతో విలాసాలు చేస్తున్నారు. దర్పంగా కాలం వెళ్లదీస్తున్నారు. ముందుగా పాలకులు పెడుతున్న ఖర్చులపై చర్చ చేయాలి. ఈ ఎన్నికల సందర్భంగా ప్రజలు పాలకలు కర్చులపై చర్చించాలి. మనం కడుతున్న పన్నులతో వారు విమానాలు, ఎసి కార్లలో తిరుతూ పాలన చేస్తున్నారు. విదేశాలతో పోలిస్తే మన దేశంలో పాలకుల విలాసాలు చాలా ఎక్కువ. దీనికి ప్రత్యామ్నాయ మార్గాలపై చర్చించాలి. అందుకే వ్యాపారులు ధరలు పెంచడం, పాలకలు చూసీ చూడనట్లుగా ఉండడం ..సామాన్యులపై ఇది మోయ లేని భారంగా మారింది. దీనికితోడు ఇప్పుడు సబ్సిడీ మొత్తంగా తగ్గించేశారు. రోజురోజుకూ నిత్యావసర సరుకులు, వంటనూనెల ధరలు ఆకాశాన్ని అంటుతుండగా.. మరోవైపు పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరల పెరుగుదల పేదప్రజలను బతకలేని స్థితికి చేర్చింది. మోడీ ఏ ముహూర్తానా అడుగు పెట్టాడో కానీ పెట్రో ధరలతో పాటు గ్యాస్ ధరలు పెరుగుదలకు అడ్డూఅదుపూ లేకుండా పోతోంది. పెరిగిన పెట్రోల్ ధరలు, గ్యాస్ ధరల కారణంగా ఒక్కో కుటుంబంపై నెలకు కనీసం అదనంగా వేయి భారం పడనుంది. సామాన్యుల జీవితాలను గమనంలోకి తీసుకోకుండా కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోంది. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా కరెంట్ తదితర ఛార్జీలను పెంచి నడ్డి విరుస్తున్నారు. బెంగుళూరు లాంటి నగరాల్లో మంచినీటి కటకటలను ముందే గుర్తించడం లేదు. నీటి సమస్యలు రాకుండా ఓ పదేళ్ల ప్రణాళికలు రచించడం లేదు. పెరుగు తున్న ధరలతో ప్రజల జీవితాలు దుర్భరంగా మారుతున్నాయి. దీనికితోడు జిఎస్టీ పేరుతో చేస్తున్న పన్ను వసూళ్లు కూడా నడ్డి విరుస్తున్నాయి. ఇప్పటికే నిత్యావసర వస్తువులు, నూనె ధరలు భగ్గుమంటుండగా ప్రభుత్వాలు ప్రజా సంక్షేమంను పట్టించుకోకుండా ధరలు పెంచి పెనుభారం మోపడం తగదు. ధరల అదుపునకు చర్యలు తీసుకోవల్సిందే. ప్రభుత్వాలు తమ ఖర్చులను తగ్గించుకోవాలి. పాలకులు తమ ఖర్చులను తగ్గించుకోవాలి. దుబారాను అదుపు చేయాలి. అప్పుడే దేశంలో ధరలను అదుపు చేయగలం అని గుర్తించాలి. దీనిపై ముందుగా ఎన్నికల్లో చర్చించాలి. పాలకుల జల్సా ఖర్చులపై, వారికి ఇస్తున్న టిఎ,డిఎలపై చర్చించాలి. ఆ దమ్ము పాలకులకు,ప్రతిపక్షాలకు ఉందా లేదా అన్నది చర్చించాలి. దేశంలో గత పదేళ్ల కాలం నాటి ధరలను బేరీజు వేసుకుని చర్చ చేయాలి. స్టీల్, సిమెంట్ ధరలు కూడా అదుపు లేకుండా పోయాయి. సామాన్యులకు గృహం అన్నది ప్రభుత్వ దయాదాక్షిణ్యాలపై ఆధారపడ్డ విషయంగా మారింది. మధ్య తరగతి ప్రజలు ఇల్లు కొనుక్కునే పరిస్థితి లేకుండా చేశారు. పెరుగుతున్న నిర్మాణ రంగం వ్యవయంతో పాటు రిజిస్ట్రేషన్, జిఎస్టీ ఛార్జీలు మోత మోగిస్తున్నాయి. హైదరాబాద్ లాంటి నగరాల్లో ఓ ఫ్లాట్ కొనుక్కోవడం కూడా దుర్లభంగా మారింది. రిజిస్ట్రేషన్, జిఎస్టీల ఛార్జీలే కనీసం 20 లక్ష వరకు చెల్లించాల్సి వస్తోంది. వీటిని ప్రభుత్వాలు గుర్తించడం లేదు. కేవలం ఆదాయం పెరిగిందని చంకలు గుద్దుకుంటున్నాయి.

ఎన్నికల ముందు తాయిలాలు ప్రకటించడం, తరవాత స్వారీ చేయడం అలవాటు చేసుకున్న నేతలను దూరం పెట్టి నిజాయితీగా పనిచేసే వారినే ఎన్నుకోవాలి.

# ప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రం శ్రీ బాలాజీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం

## బ్రహ్మోత్సవాలు ప్రారంభం సంతానం లేని వారికి సంతానం కలగజేస్తూ భక్తుల కోరికలు





**అన్నపురెడ్డిపల్లి :**

అన్నపురెడ్డి పల్లి మండలంలో ప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రం శ్రీ బాలాజీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలకు ముస్తాబైనది రేపు హెూలీ వేడుక ల్లో భాగంగా నిర్వహించే శ్రీ వేంకటేశ్వరస్వామి కల్యా ణ మహెూత్సవాలకు శ్రీదేవి, భూదేవి సహిత బాలాజీ వేంకటేశ్వరస్వామి దేవాలయం ను సంతాన లేని వారికి సంతానం కలుగ చేసే దేవాలయం కు రంగులు దిద్దుతూ విద్యుద్దీపాలంకరణలతో దేవాలయాల ప్రాంగణాల్లో చలువ పందిళ్లు, ఇతర ఏర్పాట్లలో ఆలయ అధికారులు, కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు నిమగ్నమయ్యారు. ఈ కల్యాణం అనంతరం మహాఅన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయానున్నారు.

ఉమ్మడి ఖమ్మం ,భద్రాద్రిజిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రాలలో ఒకటైన మండల కేంద్రంలోని లోని శ్రీ బాలాజీ వేంకటేశ్వరస్వామి వారి దేవాలయం పరిసర ప్రాంతాలలో బ్రహ్మోత్సవాలకు పెట్టింది పేరు. ఇక్కడ కొలువై ఉన్న భూదేవీ శ్రీదేవీ సమేత వేంకటేశ్వరస్వామి వారు సంతాన వేంకటేశ్వరు నిగా ప్రసిద్ధి చెంది భక్తులతో పూజలందు కుంటున్నారు. స్వామి వారు శనివారం నుండి గురువారం వరకు వార్షిక బ్రహ్మోత్స వాలు ఆరు రోజుల పాటు నిర్వహించేందుకు ఆలయ ప్రాంగణాన్ని సర్వాంగసుందరంగా తీర్చిదిద్దుతూ ఏర్పాట్ల ముమ్మరంగా సాగుతున్నాయి. సోమవారం రాత్రి అంగరంగ వైభవంగా స్వామివారి కళ్యాణం. జరగనుందని, శ్రీశ్రీశ్రీ త్రిదిండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి వారి మంగళాశాసనములతో శ్రీ పాంచరాత్ర ఆగమ శాస్త్రోక్తముగా ద్రావిడ ప్రబంధ వేద పురాణాది పారాయణాదులతో అత్యంత వైభవంగా ఈ బ్రహ్మోత్సవాలను నిర్వహించనున్నామని ఆలయ మేనేజర్ పాకాల వెంకటరమణ తెలియజేశారు.

**ఈ ఆలయ చరిత్ర //**

చారిత్రక విలువలు గల ఈ దేవస్థాన ప్రాంగణము నందు లభించిన శిలాశాసనము ప్రకారము సుమారుగా క్రీ.శ. 1286 ప్రాంతంలో రేచర్ల వంశస్థుడైన అన్నపురెడ్డి అనే కాకతీయ సేనాని ఈ ప్రాంతంలో శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి వారికి చిన్న ఆలయమును నిర్మించి స్వామి వారికి నిత్య నివేదన, సేవా కైంకర్యముల కొరకు రాయుడు చెరువు, నల్ల చెరువు క్రింద కొంత భూమిని ఏర్పాటు చేసినట్లుగా తెలియుచున్నది. స్వామి వారికి నిత్య నీదన నిమిత్తం ఏర్పాటుచేసిన భూమి కావున ఆ భూమిని అన్నదైవం గాను, అన్నపురెడ్డి అనే కాకతీయ సేనాని జ్ఞాపకార్ధం ఈ గ్రామాన్ని అన్నపురెడ్డిపల్లి గా పిలువబడుచున్నది. 18 వ శతాబ్దం చివరలో మైసూరు రాష్ట్రములోని కాళ్ళూరు అనే కుగ్రామము ( మహారాష్ట్రలో ఒక భాగమైన బస్తరు నుండి సనాతన ధర్మ పరాయణులైన

కాళ్ళూరి వంశస్థులు కాళ్ళూరి వెంకటప్పయ్య మాత్యుల వారు ఆంధ్ర చేరాలనే సదుద్దేశంతో వరంగల్ తాలూకాలో ఉన్న అన్నపురెడ్డిపల్లికి మందీ, మార్బలం, 25 వేల పశుగణంతో చేరారు. అప్పటికే ఈ ప్రాంతాన్ని పరిపాలిస్తున్న కాకతీయ సేనాధిపతి వారికి అతిధ్యమిచ్చి స్థానం కల్పించారు. కాళ్ళూరి వెంకటప్పయ్య మాత్యులు అప్పటి నిజాం నవాబు అయిన శ్రీమీర్ మహబూబ్ అలీఖాన్ ప్రభుత్వము నుండి లక్ష ఎకరాలను కౌలుకు తీసుకొని సాగుచేయుచున్నారు. వీరి యొక్క 40 సంవత్సరముల వైవాహిక జీవితానంతరం కూడా సంతానము లేక బాధపడుతుండగా ఒకానొక రోజు శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి వారు కలలో దర్శనమిచ్చి తనకు దేవాలయం నిర్మిస్తే. సంతానం కలుగ జేస్తానని అభయమిచ్చినారని, అప్పటికే అన్నపురెడ్డి అనే కాకతీయ సేనానిదే చిన్న గుడిగా నిర్మించి ఉన్న దేవాలయాన్ని పునఃనిర్మింప జేశారని, ఆ తర్వాత వారికి నలుగురు ప్రయోజకులైన సంతానాన్ని కలుగ జేసినట్లు హేమచంద్రాపురంలోని కీ.శే. కాళ్ళూరి జోగారావు గారిచే వ్రాయబడిన రాజధర్మ ప్రకాశి

అనే పుస్తకాన్ని బట్టి తెలియుచున్నది. ఆనాటి నుండి కాళ్ళూరి వంశస్థులే సుమారు 1969 వరకు ఆలయ బాధ్యతలు నిర్వహించి తదుపరి దేవాదాయ ధర్మాదాయ శాఖకు అప్పగించినారు. చారిత్రక విలువలు గల ఈ దేవాలయం దేవాదాయ శాఖ పరిధిలోకి వచ్చిన తదుపరి ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, కేంద్ర మంత్రి అయిన కీ.శే. జలగం వెంగళరావు కరకమలములచే శంఖుస్తాపన చేయబడి, శీతారామారావు కార్యనిర్వహణాధికారిగా, ఉడత నేని సత్యం చైర్మన్ గా ఉన్న సమయంలో సుమారు 18 లక్షల రూపాయల దేవస్థాన నిధులతో మహామండపము, ప్రాకార మండపాము,శిలాశాసనము ప్రకారము సుమారుగా క్రీ.శ. 1286 ప్రాంతంలో రేచర్ల వంశస్థుడైన అన్నపురెడ్డి అనే కాకతీయ సేనాని ఈ ప్రాంతంలో శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి వారికి చిన్న ఆలయమును నిర్మించి స్వామి వారికి మండపములను, ఇతరత్రా నిర్మాణములను నిర్మించి నారు. ఇటీవల కాలంలో ఆలయ ప్రాంగణంలో భక్తుల సహాయ సహకారాలతో అన్నమయ్య. గరుత్మంతుని విగ్రహాలతో పాటు శాశ్వత పెర్లను ఏర్పాటు చేశారు. వంశపారంపర్య ధర్మకర్తలుగా కాళ్ళూరి వంశస్థులు ప్రతి ఏటా హెూళీ పౌర్ణమి రోజున జరిగే స్వామివారి తిరు కళ్యాణ మహెూత్సవంలో స్వామివారికి పట్టు వస్త్రాలను, తలంబ్రాలను సమర్పించు కొనున్నారు.ప్రస్తుతం ఈ క్షేత్రంలో స్వామివారు వైష్ణవ సాంప్రదాయ పద్ధతులలో పూజలందు కొంటున్నారు. స్వామివారి దేవేరులైన శ్రీలక్ష్మీదేవి. పద్మావతీదేవీ అమ్మవార్లు శ్రీ స్వామివారి వక్షస్థలమందు కాక స్వామి వారి చెంత ఇరువైపులా భక్తులకు అభయ ప్రదాతలుగా ఉండుటచే సంతాన వేంకటేశ్వరునిగానే కాక కళ్యాణ వేంకటేశ్వరస్వామిగా కొలవబడు చుండుటవిశేషము. ప్రసన్న వదనుడైన స్వామివారిని కొలిచిన భక్తుల యొక్క బాధలకు లాలింపునిచ్చి జీవన్ముక్తిని ప్రసాదించే బాలాజీగా కీర్తింపబడుచున్నాడు. ఈ దేవాలయమునందు పాంచరాత్ర ఆగమ శాస్త్ర రీత్యా నిత్యోత్సవ, వారోత్సవ. వక్షోత్సవ మాసోత్సవ సంవత్సరోత్సవాదులే కాక లక్ష్మీ శరన్నవరాత్రులు, ధనుర్మాస దీక్ష, గోదాకళ్యాణం కూడా శాస్త్రీయ పద్ధతులలో ఘనంగా నిర్వహిస్తున్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయానికి విచ్చేయు భక్తుల సౌకర్యార్ధంచలువ పందిర్లు, మంచినీటి వసతి, వైద్యశిబిరం, తాత్కాలిక వసతి సౌకర్యాలతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

# పెట్రో ధరలకు విరుగుడు ఎలక్ట్రిక్ వాహనాలు

## తయారీదారులను ప్రోత్సహించనున్న ప్రభుత్వం విద్యుత్ ఛార్జింగ్ సెంటర్ల ఏర్పాటే అసలు సమస్య

**న్యూఢిల్లీ,మార్చి23:** ప్రస్తుతం అడ్డూ అదుపు లేకుండా పెరిగిపోతున్నపెట్రోల్, డీజిల్ ధరలతో వాహనదారులకు మరింత భారంగా మారుతోంది. ప్రత్యామ్నాయ ఇంధన వనరులపై దృష్టి సారించాల్సిన ఆగత్యం ఏర్పడింది. ఎలక్ట్రిక్ వాహనాల ఆవశ్యకత పెరిగింది. ముఖ్యంగా వాహనాల ఇంధన ధరలు పెరుగుతున్న నేపథ్యంలో పలు వాహనాల తయారీ కంపెనీలు ఎలక్ట్రిక్ వాహనాలను అందుబాటులోకి తీసుకువస్తున్నాయి. దీంతో వాహనదారులు కూడా ఎలక్ట్రిక్ వాహనాల వైపు మొగ్గు చూపుతున్నారు. తయారీదారులను ప్రోత్సాహించాని కేంద్రం కూడా ఆలోచిస్తోంది. ఇది అమల్లోకి వస్తే రానున్న రెండు మూడేళ్లలో ఈ తరహా వాహనాలకు గిరాకీ పెరగగనుంది. ఇక చమురు ధరలు పెరిగిపోతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కాలుష్యానికి కారణమవుతున్న పెట్రోల్, డీజిల్ వాహనాలను తగ్గించి కేవలం

ఎలక్ట్రిక్ వాహనాలనే నడపాలని భావిస్తోంది. ఇందుకోసం ఓ భారీ ప్రణాళిక సైతం రచించింది. ఇప్పటికే చాలా మంది పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతుండటంతో ఎలక్ట్రిక్ వాహనాలను కొనుగోలు చేస్తున్నారు. ముందుగా ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు అందుబాటులోకి రాగా, కార్లు కూడా వచ్చేస్తున్నాయి. ఇక రానున్న రోజుల్లో ఎలక్ట్రిక్ వాహనాలు ధరలు తగ్గనున్నాయని కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. అలాగే ఛార్జింగ్ స్టేషన్లు కూడా అధిక మొత్తంలో ఏర్పాటు అయ్యేందుకు అనుమతులు కూడా మంజూరు చేసినట్లు తెలిపారు. వచ్చే రెండేళ్లలో పెట్రోల్, డీజిల్ వాహనాలకు సమానంగా ఎలక్ట్రిక్ వాహనాల ధరలు ఉంటాయని పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోళ్లు పెద్దగా లేవు. ధరల విషయంలో పలు డిస్కౌంట్లు, ఆఫర్లు చేస్తోంది ప్రభుత్వం. భారత్‌లో భారీ మొత్తంలో ఎలక్ట్రిక్ వాహనాలను తీసుకువచ్చేందుకు అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నాలు చేస్తున్నాయి. దీంతో ఎలక్ట్రిక్ వాహనాల ధరలు దిగి వస్తాయని మంత్రి తెలిపారు. ఇక ఎలక్ట్రిక్ వాహనాలు అందుబాటులోకి వస్తుండటంతో ఛార్జింగ్ స్టేషన్లు కూడా భారీగా ఏర్పాటు కానున్నాయి. ఫేమ్ ఇండియా స్కీమ్ ఫేస్ 2 కింద 16 జాతీయ రహదారులు, 9 ఎక్స్‌ప్రెస్‌వేలపై 1576 ఎలక్ట్రిక్ ఛార్జింగ్ స్టేషన్‌లను మంజూరు చేసింది కేంద్ర మంత్రిత్వశాఖ. జాతీయ రహదారుల వెంట ఇరు వైపులా ప్రతి 25 కిలోమీటర్ల దూరంలో ఛార్జింగ్ స్టేషన్ ఏర్పాటు కానుంది. అలాగే హేవీ డ్యూటీ వెహికిల్స్ కోసం జాతీయ రహదారులపై ప్రతి 100 కి.మీలకు ఇరు ఒక ఛార్జింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తోంది. వీటిలో 266 ఎలక్ట్రిక్ ఛార్జింగ్ స్టేషన్లను ఏపీలోని రహదారులపై, తెలంగాణలో 138 స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నట్టు భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ గతంలోనే ప్రకటించింది. ఇందులో భాగంగా 25 రాష్ట్రాల్లో, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 68 నగరాలలో 2,877 ఛార్జింగ్ స్టేషన్‌లు మంజూరు చేసింది. ఇవి పక్కాగా అమలు చేస్తే ఇంధనల ధరలపై పెట్టుబడులు పెట్టాల్సిన ఆగత్యం ఉండదు.

# ఎస్సారెస్పీ స్థిరీకరణతో పంటలకు భరోసా

## ఆ దిశగా చర్యలు అవసరమన్న ఎమ్మెల్యే

**నిజామాబాద్,మార్చి23:** శ్రీరాంసాగర్ స్థిరీకరణతో రైతులకు మేలు జరుగనుందని మాజీమంత్రి బిఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి తెలిపారు. దీంతో ఆయకట్టు పెరగడంతో పాటు అనుకున్న పంటలు వేసుకునే వెసలుబాటు రానుందన్నారు. గతంలో కెసిఆర్ ప్రభుత్వం ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు అనేక చర్యలు తీసుకున్నదని అన్నారు.గత ప్రభుత్వాలు ప్రాజెక్టులు నిర్మించక పోవడంతోనే రైతులు ఆత్మహత్య లు చేసుకున్నారని, ఆ పాపం వారిదేనన్నారు. ఆనాడు అక్రమంగా పులిచింతల, పోతిరెడ్డిపాడు లాంటి ప్రాజెక్టులను కట్టి ఆంధ్రాకు అక్రమంగా నీళ్లు తరలిస్తుంటే మీ పౌరుషం ఏమైందని నిలదీశారు. తెలంగాణ ప్రాజెక్టులను పండబెట్టి ఆంధ్ర ప్రాజెక్టులను కడుతున్నప్పుడు ఎక్కడ పోయింది ఈ ఆవేశం అని ప్రశ్నించారు. తెలంగాణలో పెట్టాల్సిన విద్యుత్ ప్రాజెక్టులను విజయవాడ, కడపల్లో పెడుతున్నప్పుడు ఎందుకు మూగబోయింది నిలదీశారు. పాలకులను ఆనాడే నిలదీసి ఉంటే ఇప్పటికే మన ప్రాజెక్టులు పూర్తయ్యేవన్నారు. అరవై ఏండ్లలో సాధించని ఎన్నో విజయాలు నాటి సిఎం కెసిఆర్ సాధించారన్నారు. చిల్లర రాజకీయ విమర్శలు ప్రజలు కోరుకోవడం లేదని, కాంగ్రెస్ పాలకులు హుందాగా వ్యవహరించా లన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు పోరాడుతూనే ఉంటాం

**గుంటూరు,మార్చి23:** ఎస్సీలో ఏబీసీడీ వర్గీకరణను మాదిగలు బలంగా కోరకుంటున్నారని మాదిగ ఉద్యోగ సమాఖ్య నేతలు అన్నారు. ఎస్సీ వర్గీకరణ ద్వారా ఎస్సీలోని 59 ఉపకులాలకు పూర్తి స్థాయిలో న్యాయం జరుగుతుందని అన్నారు. ఎస్సీ వర్గీకరణను మాదిగలతో పాటు, ఉపకులాలు బలంగా కోరుకుంటున్నారని అన్నారు. ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ సాధించుకునేందుకు మంద కృష్ణమాదిగ నేతృత్యంలో పోరాటాలు చేస్తున్నామని అన్నారు.

# ఉత్తర తెలంగాణలో ఎండల తీవ్రత

## అడుగంటుతున్న భూగగర్భ జలాలు

**ఆదిలాబాద్,మార్చి23:** ఎండల తీవ్రత పెరుగుతుండటంతో... ఉత్తర తెలంగాణ ప్రాంత వాసులు ఎండలకు భయపడుతున్నారు. పలు ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతుండటంతో ప్రజలు వడదెబ్బ తగలకుండా అప్రమత్తంగా ఉండాలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరిస్తున్నారు. మరోవైపు ఎండలు మండుతుండడంతో భూగర్భ జలాలు ఆవిరవుతున్నాయి. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో గతేడాది సమృద్ధిగా వర్షాలు కురవడం, కాళేశ్వరం జలాలతో మిడ్ మానేరు ప్రాజెక్ట్, అనంతగిరి ప్రాజెక్ట్‌లోకి నీటిని ఎత్తిపోయడం వంటివాటితో జలకళను సంతరించుకున్నాయి. వీటితోపాటు చెరువుల్లోకి నీరు చేరింది. ఎటుచూసినా నీటి సవ్వడితో రైతులు సంబరపడ్డారు. ఈసారి ఏప్రిల్, మేలో తీవ్రం కావాల్సిన ఎండల ప్రతాపం మార్చి ప్రారంభంలోనే మొదలు కావడంతో భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయి. మరోవైపు కరీంనగర్ జిల్లాలోని శ్రీరాజరాజేశ్వర మిడ్ మానేరు ప్రాజెక్ట్, అన్నపూర్ణ ప్రాజెక్ట్‌లో కూడా నీటి మట్టం తగ్గింది. చెరువులు, కుంటల్లోనూ నీటి మట్టాలు తగ్గడంతో పాటు జిల్లాలో కొన్ని చోట్ల బోరు బావుల్లో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. దీంతో కొన్ని చోట్ల రైతులు పంటలు రక్షించుకోవడానికి ట్యాంకర్ల ద్వారా నీటిని పోస్తున్నారు.. ఎండల తీవ్రత పెరగకముందే భూగర్భ జలాలు తగ్గుతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే పలుచోట్ల రైతులు ట్యాంకర్ల ద్వారా నీటిని పోస్తూ పొలాలను కాపాడుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. మొక్కజొన్న, వరి ఇతర పంటలకు నీరు అందక, ఎండ తీవ్రతకు పంటలు వాడిపోతున్నాయి. ఎండలు ముదిరితే పంటల పరిస్థితి ఎలా ఉంటుందోననే రైతులు ఆందోళన చెందుతున్నారు. పంటలకు నీటి అవసరం పెరుగుతున్న క్రమంలో భూగర్భ జలాలు తగ్గడం అందోళన కలిగిస్తోంది.

## పదవ తరగతి గణిత ప్రశ్న పత్రంలో పాఠ్యపుస్తకంలో లేని క్వశ్చన్..???



పదవ తరగతి గణిత శాస్త్రం ప్రశ్నాపతనంలో పాఠ్యపుస్తకం లో లేని క్వశ్చన్ ఇవ్వడం జరిగింది . క్వశ్చన్ పేపర్ చూసి విద్యార్థులు ఏమి సమాధానం రాయాలిమూడవ ప్రశ్నను చూసిన విద్యార్థులు అయోమయంమూడవ ప్రశ్నకు రెండు మార్కులు కలపాలి పదవ తరగతి గణిత ప్రశ్నాపత్రం అభ్యాసన సామర్థ్యాల భారత్వానికి అనుకూలంగా రూపొందించబడినదికావున ప్రతి విద్యార్థి కనీసం మార్కులు పొంది పాస్ కావడానికి అవకాశం ఉన్నది అనుసంధాన ప్రశ్నలు పాఠ్యపుస్తకంలో లేకున్నప్పటికీ ప్రశ్నాపత్రంలో ఇవ్వడం జరుగుతున్నది. ఇలాంటి ప్రశ్నలను పాఠ్యపుస్తకంలో చేరిస్తే బాగుంటుంది పాఠ్య పుస్తకం నుండి సూటిగా ప్రశ్నలు అడిగి ఉంటే ప్రతి విద్యార్థి మంచి జిపిఏ సాధించేవారు..

.... గణిత ప్రశ్నాపత్రంలో 3వ ప్రశ్నలో ఒక దగ్గర ఫ్లాగ్ పోల్ అని మరొక దగ్గర టవర్ అని ఇవ్వడం వల్ల విద్యార్థులు సందిగ్ధతకు గురి అయ్యారు కావున ఆ ప్రశ్న అంటెప్ట్ చేసిన ప్రతి ఒక్క విద్యార్థికి రెండు మార్కులు కలపవలసిందిగా కోరుతున్నాము

..ఫైనాన్స్ సెక్రెటరీ అడికే సతీష్ కుమార్... తెలంగాణ గణిత ఫోరం

## 14 డివిజన్లో తెలంగాణ జాగృతి కళా జాతర సభ



**వరంగల్ న్యూస్:**

14 డివిజన్ సుందర నగర్ గ్రామంలో తెలంగాణ జాగృతి కళాజాతర సభ ఏనుమాముల పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎనుమాముల పోలీస్ స్టేషన్ సిఐ పులి రమేష్ మరియు ఎస్ ఐ పోగుల శ్రీకాంత్ మరియు డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ పాల్గొన్నారు. అనంతరం పోలీసుల పనుల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ వారి సేవలు ఎలా వాడుకోవాలని ప్రజలకు తెలియజేయడం చాలా సంతోషకరమని డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ అన్నారు. కార్యక్రమం తదుపరి సీఐ మరియు ఎస్ఐలను శాలువా ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాబృందం వారు.14 డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ మహిళ నాయకురాలు సిలువేరు శైలజ, మహిళా నాయకులు , గ్రామ ప్రజలు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## టెట్ పరీక్ష రుసుము తగ్గించాలి



**అన్నపురెడ్డిపల్లి మార్చి 23//** ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) కు దరఖాస్తు చేసుకునేందుకు పెంచిన ఫీజును వెంటనే తగ్గించాలని లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు భూక్య చెన్నయ్య శనివారం వారు ఓ ప్రకటనలో ప్రభుత్వాన్ని కోర్యరు. ఆయన అన్నపురెడ్డిపల్లి మండలంలో మాట్లాడుతూ గతంలో ఒక పేపార్ కు 200, రెండు పేపర్లకు 300 ఫీజులు ఉండగా దాన్ని ఒక పేపార్ కు 1000 రూపాయలు, రెండు పేపర్లకు 2000 ఫీజును పెంచడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.

## దమ్మపేట, అర్బన్ కాలనీ, ,మల్లారం కాలనీ,ల నుండి వివిధ పార్టీలకు చెందిన 50 కుటుంబాలు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా )లో చేరిక

**దమ్మపేట మార్చి 24 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలంలో సిపిఐ ఎంఎల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కేచ్చేల రంగారెడ్డి జిల్లా నాయకులు ముద్దా బిక్షం, అమర్లపూడి రాము,కల్లూరి కిషోర్ లు పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలతో సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు పార్టీల చేరిన వారు బాబ్జి, చాట్ల నాగేశ్వరరావు, తాటి లక్ష్మి,గొల్లపల్లి నరహరి,నక్క లక్ష్మీనారాయణ,గంగాధర సాయి,గుల్లపల్లి దేవదానం, శే గం సురేష్, మద్దెల శ్రీను, కౌలూరి ముత్యాలరావు, కాంపాటి రమేష్, శీలం ఏసు, జుంజునూరి ముక్తేశ్వరి, మద్దెల చెన్నారావు, శీలం రాజు, శీలం శంకర్ లు వీరు



మాట్లాడుతూ ఈ ప్రాంతంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజా పంథా) నిర్వహిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలు,ఫాసిజం నికి వ్యతిరేకంగా నిర్వహిస్తున్న పోరాటాలు, ప్రజా సమస్యల పరిష్కరించడంలో ముందుంటున్న సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజా పంథా ) రాజకీయాలు నచ్చి పార్టీల చేరుతున్నామని అన్నారు అనంతరం జరిగినభగత్ సింగ్, రాజ్ గురు, సుకదేవ్ ల 93వ వర్ధంతి సందర్భంగ దమ్మపేట లొ ఘన నివాళి ఈ సందర్భంగా జరిగిన జనరల్ బాడీ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కెచ్చెల రంగారెడ్డి మాట్లాడుతూఈ ప్రాంతంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకత్వన అనేక భూ పోరాటాలు పోడు భూముల పోరాటాలు నిర్వహించి గిరిజన, గిరిజనేతర,పేదలకు వేలాది ఎకరాల భూములు సాధించి పేదలకు పంచిన చరిత్ర పార్టీకి ఉందన్నారుఈ పోరాటాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు జైలు నిర్బంధాన్ని అనుభవించినా రని అన్నారు జీవితాన్ని ప్రేమిస్తాం మరణాన్ని ప్రేమిస్తాం మేము మరణించి ఎర్ర పూల వనంలో పూలై పూస్తాం, ఉరికంబాన్ని ఎగతాళి చేస్తాం నిప్పు రవ్వల మీద నిద్రిస్తామని కామ్రేడ్స్ భగత్ సింగ్,రాజ్ గురు, సుఖదేవ్ ల ఆశయాలను ముందుకు తీసుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తోడం దుర్గమ్మ,మండల నాయకులు కురసం ముత్యాలరావు, కేసరి వెంకటేష్,కాకా వెంకటేష్,తెల్లం నాగేష్,బండి ఆదినారాయణ, కుంజా కాంతారావు, కొండ్రు లక్ష్మి ,పండూరి వీరబాబు, యశ్వంత్,కిన్నెర,సాయి,రజిని, బడే బాలు,సేలం రమేష్,ఆకుల ప్రసాద్, మోదుపురం సాయి,కాలవ శ్రీను,జాజుమొగ్గ ల భాను, తదితరులు పాల్గొన్నారు

# ప్రజాస్వామ్యం బతకాలంటే బిజెపిని ఓడించాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి బోట్ల చక్రపాణి

**వరంగల్ న్యూస్**




కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిరంకుశ విధానాల మూలంగా దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని ప్రజాస్వామ్య రక్షించాలంటే బిజెపి ఓడించాలని సిపిఎం హనుమకొండ జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి పిలుపునిచ్చారు.శనివారం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలియజేశారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి బోట్ల చక్రపాణి మాట్లాడుతూ.... కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ రాజ్యాంగబద్ధంగా స్వచ్ఛందంగా పనిచేసే సంస్థలైన ఈ డి, ఐ టి,సి బి ఐ లను తమ జేబు సంస్థలుగా బిజెపి ప్రభుత్వం వాడుకుంటుందని ఆయన విమర్శించారు. బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో చట్ట ఉల్లంఘనలు జరుగుతున్న పట్టించుకోకుండా బిజెపి ఏతర రాష్ట్రాల్లో మాత్రం కక్షపూరితంగా వ్యవహరిస్తూ ప్రతిపక్ష పార్టీల నాయకులను భయభ్రాంతులకు గురి చేస్తున్నదని ఆయన ఎద్దేవా చేశారు. ఇందులో భాగంగా లిక్కర్ స్కాం తో సంబంధం ఉందని ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్, తెలంగాణ ఎమ్మెల్సీ కవితలను సంవత్సరానికి పైగా చెప్తూ తీరా ఎన్నికల సమయంలో అరెస్టులు చేయడం విడ్డూరమన్నారు. మరోవైపు ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన బ్యాంకు అకౌంట్లను ఫ్రిజ్ చేసి ఎన్నికల్లో దెబ్బతీయాలని బిజెపి చూస్తుందని తద్వారా ఇండియా కూటమిని దెబ్బతీసి రాజకీయ లబ్ధి పొందాలని బిజెపి చేస్తున్న కుటిల రాజకీయమని ఆయన మండిపడ్డారు. ఇలాంటి నిరంకుశ విధానాలను ప్రజలు అర్థం చేసుకొని తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఎలక్టోరల్ బాండ్స్ పేరుతో బడా కాంట్రాక్టర్ల దగ్గర వారికి మేలు చేసి బిజెపికి 6500 కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడిందని ఆయన అన్నారు. ఇది లిక్కర్ స్కాం తో సంబంధం ఉన్న అరబిందో ఫార్మా డైరెక్టర్ శరత్ చంద్రారెడ్డి ఈడి అరెస్టు చేసింది. అరెస్ట్ అయిన ఐదు రోజులలో 40 కోట్లు ఎలక్ట్రాన్ బండ్లు రూపంలో బిజెపి తీసుకున్నట్లు ఎస్బిఐ వెల్లడించింది తద్వారా బెల్ వచ్చింది తర్వాత అప్రూవల్ గా మారి కేజ్రీవాల్ కవిత అరెస్టులకు బిజెపి ప్రోత్సాహవలెనే జరిగిందని ఆయన మండిపడ్డారు. ఈ రకంగా అవినీతి బిజెపి పాల్పడిందని ఆయన విమర్శించారు. దొంగే దొంగ అన్నట్టు అవినీతి మరకలతో నడుస్తున్న బిజెపి ఇండియా కూటమి పైన బలహీనం చేసేందుకు కుట్రలు చేస్తుందని విమర్శించారు. దీనికి వ్యతిరేకంగా ప్రజలందరూ ఆలోచించి బిజెపిని చిత్తు చిత్తుగా ఓడించాలని చక్రపాణి ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం చుక్కయ్య జిల్లా కమిటీ సభ్యులు రాగుల రమేష్ వాంకుడోత్ వీరన్న గొడుగు వెంకట్ దొగ్గెల తిరుపతి కాడబోయిన లింగయ్య, ధరావత్ భాను నాయక్, రాజు వి రాజు,ఓ సాంబయ్య, ఎం కుమారస్వామి,నాగరాజు విజేందర్, రమా,ఉమా తదితరులు పాల్గొన్నారు..

## నేడు జాతీయ క్షయ(టి బి) వ్యాధి నివరాణ దినోత్సవం



**అన్నపురెడ్డిపల్లి మార్చి 23//**మండల వైద్య అధికారి డాక్టర్ ప్రియాంక ను క్షయ వ్యాధి పై వివరణ కోరగా టిబి అంటే ఏమిటి : టిబి అంటే టుబెర్కులోసిస్ మనం దినిని క్షయ వ్యాధి అని కూడా అంటాము. ఇది ఒక సాధారమైన అంటు వ్యాధి మైక్రో బ్యాక్టీరియం టుబెర్కులోసిస్ అనే బ్యాక్టీరియా ద్వారా సంక్రమించును. ఈ వ్యాధి రెండు రాకలు గ ఉంటుంది. 1. ఊపిరితిత్తుల (టిబి) ప్రభావం. 2. శరీరంలోని అవయవాలకు (టిబి) సోకుతుంది. ఈ వ్యాధి లక్షణాలు 1. రెండు వారలకు మించి దగ్గు. 2. రాత్రి పూట చమట తో కూడిన జ్వరం. 3. ఆకలి లేకపోవడం. 4. బరువు తగ్గటం. 5. తెమడతో పాటు రక్తం పడటం. ఈ వ్యాధి ఎలా వ్యాపిస్తుంది ఈది గాలి ద్వారా ఒకరి నుండి ఒకరి కి వ్యాపిస్తుంది. ఊపిరితిత్తుల టిబి ఉన్న వ్యక్తి దగ్గినాప్పుడు, తుమ్మినప్పడు, మాట్లడే టాప్పుడు. బ్యాక్టీరియా గాలి లో కలుస్తుంది. సమీప వ్యక్తులు ఆ గాలి లో ఉన్న బ్యాక్టీరియా పిలిస్తే వారికి ఈ వ్యాధి వచ్చును. ఈ వ్యాధి సోకిన వ్యక్తి చికిత్స ఎలా తిసు కొవలి వైద్యులు సూచించిన విధంగా క్రమం తప్పకుండా మందులు వాడాలి. సరైన సమయంలో, సరైన మందులు, సరైన మోతాదులో , తాగినని రోజులు వాడటం వలన ఈ వ్యాధిః మాని పోతుంది. ఈ మందులు కనీసం ఆరు నెలలు వాడాలిసి ఉంటుంది. చాలా మంది కి ఈ వ్యాధి చికిత్స ద్వారా నయామవుతుంది. కాని ఈ వ్యాధి ఉన్న వ్యక్తులు సరైనా చికిత్స తీసుకోక పోతే అది మొండి వ్యాధి గ మారుతుంది. అలా మారితే 12 నెలల నుండి 24 నెలలు మందులు వాడవలసి ఉంటుంది. ఈ వ్యాధి ఉన్న వ్యక్తి ఇంట్లో ఆరోగ్యం పై అవగాహన కలిగి ఉండాలి. (వ్యక్తి గతా పరిశ్రబతా) 1. ఉమ్ము ఎక్కడ పడితే అక్కడ ఉమ్మరాదు. 2.దగ్గినాప్పడు దస్తిని ముతికి అడ్డు పెట్టు కొవాలి. అని వారు సూచించారు.

## సామ్రాజ్యవాధాన్ని వ్యతిరేకిద్దాం

**భగత్ సింగ్ ఆశయాలను కొనసాగిద్దాం**
**భగత్ సింగ్,రాజ్ గురు,సుకదేవ్ల 93వ వర్ధంతి**
**సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యవర్గ సభ్యులు నూపా భాస్కర్**
**పి వై ఎల్ రాష్ట్ర కోశాధికారి వాసం బుచ్చిరాజు**



**ములకలపల్లి మార్చ్ 24 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం తిమ్మంపేట గ్రామ పంచాయతీపివైఎల్ పిడిఎస్యు ఆధ్వర్యంలో కామ్రేడ్స్ భగత్ సింగ్,రాజ్ గురు,సుక్కుదేవుల 93వ వర్ధంతి ములకలపల్లి మండలంలో తిమ్మంపేట గ్రామంలో పి వై ఎల్ డివిజన్ నాయకులు కురుసం ముకేశ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.భగత్ సింగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించచన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు నుప భాస్కర్,ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర కోశాధికారి వాసం బుచ్చిరాజు పి వై ఎల్ పాల్వంచ డివిజన కార్యదర్శి కొర్స రామకృష్ణ అనంతరం.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా జిల్లా కార్యవర్గ సభ్యులు నూప భాస్కర్ ముఖ్యఅతిథిగా పాల్గొని యువతను ఉద్దేశించి మాట్లాడుతూ.భారత స్వాతంత్రోద్యమంలో బ్రిటిష్ వారిని ఎదురిస్తూ మా దేశానికి స్వాతంత్రం కావాలని,బ్రిటిష్ తెల్లదొరలు మా దేశాన్ని విడిచి వెళ్లాలని తెల్ల దొరలకు వ్యతిరేకంగా నునుగు మీసాల 23 ఏళ్ల ప్రాయంలోనే భగత్ సింగ్ రాజ్ గురు సుకుదేవులు తమ విలువైన ప్రాణాలను లెక్కచేయకుండా బ్రిటిష్ వారిపై యుద్ధం చేశారని వారన్నారు.నాటి తెల్ల దొరల పాలనకు వ్యతిరేకంగా భగత్ సింగ్ రాజు గురు సుక్కు దేవుళ్ళు చేసిన వీరోచిత పోరాటాన్ని వారసత్వంగా తీసుకొని నేటి నల్లదొరలు సాగిస్తున్న ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా నేటి యువతరం పోరాడాలని పిలుపునిచ్చారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో రాష్ట్రంలో యువతరం ప్రశ్నించకుండా మత్తులో,ఉంచుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పార్టీ మండల కార్యదర్శి కొర్స రామకృష్ణ తిమ్మంపేట ఎంపీటీసీ నుప సరోజిని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం పాల్వంచ డివిజన కార్యదర్శి నకిరేకంటి నాగేశ్వరరావు అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం మండల కార్యదర్శి యార్రగోర్ల రామారావు,మండల నాయకులు పుప్పాల నాగేశ్వరరావు, ఊటుకూరు జోగానందం చుక్క వెంకన్న మడకం రాజులు మడకం రాజు వెల్కమ్ వెంకటేష్ మడకం వీరస్వామి ఇర్పా జయమ్మ స్వయం రాములమ్మ ఆప్కా లాలమ్మ కనితి సుబ్బలక్ష్మి కారం నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర గవర్నర్ సిపి రాధాకృష్ణన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన వైరా ఎమ్మెల్యే



**జూలుపాడు మార్చి,23:** తెలంగాణ రాష్ట్ర గవర్నర్గా అదనపు బాధ్యతల్లో నియమితులైన సీపీ రాధాకృష్ణన్ ను వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ శనివారం హైదరాబాద్ లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమిచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

## భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లకు విప్లవ జోహార్లు



**జూలూరుపాడు , మార్చి,23:** షాహిద్ భగత్ సింగ్ స్ఫూర్తి తో దేశ రక్షణకై సామ్రాజ్యం సంస్కృతికి వ్యతిరేకంగా పోరాడుదాం, 23 మార్చి 2024 శనివారం జూలూరుపాడు మండల%శీ% అన్నారు పాడు, గుండబ్బరేవు గ్రామాలలో ప్రగతిశీల యువజన సంఘం పి వో ఎల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో షాహిద్ భగత్ సింగ్ రాజగురు సుఖదేవ్ ల 93వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డివిజన్ పిఓఎల్ కార్యదర్శి భానోత్ జగదీష్ ఎస్ డి రజాక్ మాట్లాడుతూ నూనుగు మీసాల యువ వయసులో 23 సంవత్సరాల కాలంలో భారత దేశంలో బ్రిటిష్ వాళ్ళ పరిపాలన వ్యతిరేకిస్తూ వారు ఈ దేశం నుండి వెళ్లిపోవాలని ఆనాడు షాహిద్ భగత్ సింగ్ రాజగురు సుఖ్ దేవులు విదేశీయుల నుండి స్వదేశాన్ని రక్షించుకోవడానికి అనేక పోరాటాలు జరిపారు ఆ పోరాటంలో ఆనాడు బ్రిటిష్ వాళ్లు ముగ్గురు జాతీయ నాయకుల్ని పట్టుకొని లాహోర్ జైల్లో బంధించి చిత్రహింసలు పెట్టి ఉరితీశారు దేశంలో సామ్రాజ్యవాద విష సంస్కృతికి వ్యతిరేకంగా పోరాడారని వారు అన్నారు. ఈనాడు దేశంలో పెట్టుబడి దారి వర్గాల నుండి దేశాన్ని రక్షించాలని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని వారు యువతకు పిలుపునిచ్చారు ఈనాడు దేశంలో ఉద్యోగ అవకాశాలు లేక నిరాశ గురవుతున్న యువకులు ఉపాధి అవకాశాలు లేక అనేక అవస్థలు పడుతున్న పరిస్థితులు ఈనాడు ఉన్నాయని చదువుకుంటున్న యువకులకు ఉద్యోగ అవకాశాలు లేక ఈనాడు రోడ్ల మీదకి చిన్నచిన్న వృత్తి వ్యాపారాలు చేసుకుంటూ బతుకుతున్నారని అలాంటి యువకులకు దేశంలో ఉపాధి అవకాశాలు కల్పించి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని లేనియెడల దేశ రక్షణకై పెట్టుబడి దారి వర్గం నుండి భారతదేశాన్ని కాపాడాలని అలాంటి పోరాటాల్లో యువ శక్తులు పాల్గొనాలని వారు అన్నారు. షాహిద్ భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్ దేవ్ ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ డివిజన్ మండల నాయకులు మలకం సతీష్ తెల్లం పాపారావు ఎట్టి కృష్ణ అర్జున్ రావు కేశవరావు రవి జవహర్లాల్ మురళి కళ్యాణ చందు బానోతు ధనవంతరావు తె ల్లం కృష్ణయ్య బానోతు హరి శ్రీను కుమార్ రవి రాము తదితరులు పాల్గొన్నారు.

## మద్దిశెట్టిని ఫోన్ ద్వారా పరామర్శించిన పలువురు నాయకులు



**కొత్తగూడెం: మార్చి, 23** గత నాలుగు రోజులుగా టైఫాయిడ్ జ్వరంతో బాధపడుతున్న డీసీసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనరల్ సెక్రటరీ మద్దిశెట్టి సామెలుని న్యూ ఢిల్లీ నుండి ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నేషనల్ సెక్రటరీ వైభవ్ వాలియ ఫోన్ ద్వారగా ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.అదే విధంగా డీసీసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మరియు తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదెం వీరయ్య, ట్రైకార్ ఛైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ ఫోన్ ద్వారా పరామర్శించారు.

# ‘ఓం భీమ్ బుష్’

**సినిమా : ‘ఓం భీమ్ బుష్’**
**సినిమా : ఓం భీమ్ బుష్**
**తారాగణం: శ్రీవిష్ణు, ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ, ప్రీతి ముకుందన్, అయేషాఖాన్, శ్రీకాంత్ అయ్యంగార్..**
**దర్శకత్వం: శ్రీహర్ష కొనుగంటి**
**నిర్మాతలు: వి.సెల్యులాయిడ్, సునీల్ బులుసు..**
**సమర్పణ : యూవీ క్రియేషన్స్**

రాజరాజచోర, సామజవరగమన సినిమాలతో కామెడీ సినిమాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచాడు యువహీరో శ్రీవిష్ణు. ఆయన నటించిన హారర్ కామెడీ థ్రిల్లర్ ‘ఓం భీమ్ బుష్’. ఈ శుక్రవారం విడుదలైంది. నిజానికి సినిమా ఆద్యంతం కామెడీ పండించటానికి శ్రీవిష్ణు ఒక్కడుంటే చాలు. కానీ ఈ సినిమాలో శ్రీవిష్ణుతోపాటు ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ కూడా తోడయ్యారు. దాంతో సినిమా అంచనాలు ఆకాశాన్ని తాకాయి. మరి ఆ అంచనాలకు తగ్గట్టు సినిమా ఉందా? నవ్వించడంలో దర్శకుడు శ్రీహర్ష సక్సెస్ అయ్యాడా? అనే ప్రశ్నకు సమాధానం తెలుసుకోవాలంటే ముందు కథలోకెళ్లాలి.

**కథ గురించి :**
క్రిష్(శ్రీవిష్ణు), వినయ్ గుమ్మడి(ప్రియదర్శి), మ్యాడీ రేలంగి(రాహుల్ రామకృష్ణ) లెగసీ యూనివర్సిటీలో పీహెచ్‌డీ విద్యార్థులు. వీరి అల్లరి భరించలేక, బలవంతంగా వీరిని పాస్ చేయించి మరీ యూనివర్సిటీ నుంచి బయటకి గెంటుతాడు ఆ కళాశాల ప్రొఫెసర్ (శ్రీకాంత్ అయ్యంగార్). షెల్టర్ పోవడంతో ముగ్గురూ భైరవపురం చేరుకుంటారు. ఆ ఊరులో ఎ టు జెడ్ సర్వీసెస్ అనే దుకాణం తెరుస్తారు. తమకు తెలిసిన విద్యలను ఉపయోగించి, అందరినీ తెలివిగా మోసం చేస్తూ డబ్బు సంపాదిస్తుంటారు. అయితే, వీళ్లు ముగ్గురూ చేస్తున్న మోసం ఆ ఊరు జనానికి తెలిసిపోతుంది. దాంతో ఆ ఊరి పెద్ద ఈ ముగ్గురికి ఓ పరీక్ష పెడతాడు. ఆ ఊళ్లో ఉన్న సంపంగిమహల్‌లో బంగారు నిధి ఉంటుంది. ఆ నిధిని తీసుకొస్తే మీరు మోసగాళ్లు కాదని నమ్ముతాం అంటారు. అసలు విషయం ఏంటంటే.. ఆ మహల్లో దెయ్యం ఉంటుంది. దానిపేరు సంపంగి. ఈ విషయం తెలిసి కూడా ఆ మహల్లోకి అడుగుపెడతారు హీరోలు ముగ్గురూ. మరి వారి మహల్లోకెళ్లిన ముగ్గురుకీ ఎలాంటి అనుభవాలు ఎదురయ్యాయి? ఆ మహల్లోని సంపగి దెయ్యం కథేంటి? ఈ ప్రశ్నలకు సమధానమే మిగతా కథ..

**కథా విశ్లేషణ :**
‘లాజిక్కుల్లేవు.. ఓన్లీ మ్యాజిక్కే’ అని ముందే దర్శకుడు చెప్పేశాడు కాబట్టి, లాజిక్కులు వెతక్కూడదు. నవ్వించడమే ప్రధాన ఎజెండాగా పెట్టుకొని తీసిన సినిమా ఇది. దానికి తగ్గట్టే కథ, కథనం రాసుకున్నాడు. డైలాగులు కూడా. శ్రీవిష్ణు, ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ సినిమా ఆద్యంతం పగలబడి నవ్వించారు. వారి నుంచి వచ్చే చిన్న చిన్న డైలాగులు ప్రేక్షకుల పొట్టచెక్కలు చేస్తాయి. నిజానికి నవ్వించడం కష్టమైన ప్రక్రియ. అందుకు తగ్గట్టుగా డైలాగులు రాసుకోవడం ఇంకా కష్టమైన ప్రక్రియ. ఈ విషయంలో దర్శకుడ్ని అభినందించకుండా ఉండలేం. ఇలాంటి స్క్రిప్ట్ రాయడం తేలికైన విషయం మాత్రం కాదు. సినిమా నిడివి రెండు గంటల 10 నిమిషాలు మాత్రేమే. దానిలో చివరి పావుగంట మినహా.. సినిమా అంతా సరదాగా సాగిపోయింది. చివరి పది నిమిషాలు మాత్రం చాలా ఇబ్బంది అనిపించింది. ఎంత లాజిక్కులతో పని లేకపోతే మాత్రం.. ఫిక్షన్‌కి కూడా అందని విషయాలు తెరపై జరుగుతుంటే చూసే ప్రేక్షకులకు ఇబ్బంది అనిపిస్తుంది. అదే జరిగింది.





**నటీనటుల నటన**
శ్రీవిష్ణు, ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ.. ముగ్గురూ నాన్‌స్టాప్‌గా నవ్వించారు. ఓ విధంగా సినిమా మొత్తాన్ని ఈ ముగ్గురే భుజాలపై మోశారనాలి. ఇక పాత్ర నిడివి తక్కువే అయినా శ్రీకాంత్ అయ్యంగార్ కూడా చాలా బాగా చేశాడు. మిగతా పాత్రధారులకు అంత ఇంపార్టెంట్ లేదు. అయితే ఆ దెయ్యం పాత్ర పోషించిన కుర్రాడెవరోకానీ.. చాలా బాగా చేశాడు. అతను బేసిగ్గా క్లాసికల్ డాన్సర్ కావడం చేత, అద్భుతంగా నటించాడు, నర్తించాడు.

**టెక్నికల్:**
ఈ సినిమా విషయంలో ముందు మాట్లాడుకోవాల్సింది దర్శకుడి గురించి. గత చిత్రాలకు భిన్నమైన కథను రాసుకొని, దాన్ని చక్కగా తీశాడు కూడా. ఏ ఉద్దేశంతో ఈ సినిమా చేశాడో అది నెరవేరిందనే చెప్పాలి. నవ్వించడం కోసమే ఈ సినిమా. అనుకున్నట్టే నవ్వించాడు. ఆ విషయంలో దర్శకుడు సక్సెస్ అయ్యాడు. డైలాగులు నిజంగా సూపర్. చిన్న చిన్న డైలాగులతో పకపకా నవ్వించాడు దర్శకుడు శ్రీహర్ష. సన్నీ ఎం.ఆర్ పాటలు వినడానికీ, చూడ్డానికీ కూడా బాగున్నాయి. నేపథ్య సంగీతం అయితే నెక్స్ట్ లెవల్. కెమెరా టింట్ కూడా కొత్తగా ఉంది. ఎడిటర్ పనితనాన్ని ప్రత్యేకించి చెప్పుకోవాలి. ఇక్కడా ల్యాగ్ లేకుండా, చక్కగా 2గంటల 10 నిమిషాల్లో సినిమాను ముగించేసి, అప్పుడే అయిపోయిందా అన్న ఫీలింగ్ జనాలకు కలిగించాడు. మొత్తంగా కాసేపు హాయిగా నవ్వుకోవాలనుకునేవాళ్లకు బెస్ట్ ఆప్షన్ ఈ ‘ఓం భీమ్ బుష్’



## జూన్‌లో డబుల్
# ఇస్మార్ట్ విడుదల



మాస్ ఆడియన్స్‌ను ఎంతగానో మెప్పించిన చిత్రం ’ఇస్మార్ట్ శంకర్’. పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో రామ్ పోతినేని నటించిన ఈ సినిమాకు సీక్వెల్‌గా ’డబుల్ ఇస్మార్ట్’ సిద్ధమైన సంగతి తెలిసిందే. దీని విడుదల తేదీపై రామ్ కామెంట్ చేశారు. ఈ చిత్రాన్ని ప్రకటించినప్పుడే మార్చి 8న విడుదల చేస్తామని వెల్లడించారు. షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనులు ఆలస్యం కావడంతో వాయిదా వేస్తున్నట్లు ఇటీవల తెలిపారు. తాజాగా రామ్ ఈ సీక్వెల్ విడుదల వివరాలను తెలిపారు. జూన్‌లో ’డబుల్ ఇస్మార్ట్’ను విడుదల చేయనున్నట్లు తెలిపారు. అప్పటికి ఎన్నికల హడావిడి అంతా అయిపోతుందని.. అందుకే వాయిదా వేసినట్లు చెప్పారు.



## మళ్లీ సినిమాలతో
# బిజీగా సాయిపల్లవి

సాయిపల్లవి నిజంగా టిపికల్ సౌతిండియన్. తను అందరిలాంటి ఆడపిల్ల కాదు. ఆమెలోని ఆత్మవిశ్వాసం.. ఆత్మగౌరవం.. నిజాయితీ.. ఆమె అందాన్ని రెట్టింపు చేస్తుంటాయి. సాటి తారలతో నిలబడితే ధ్రువతారగా మెరిసిపోతుంటుంది తను. అందుకే ఆమెకు అంతమంది అభిమానులు. ’గార్గి’ తర్వాత సినిమాలకు విరామం ఇచ్చి, దేశంలోని పుణ్యక్షేత్రాలన్నీ తిరిగొచ్చిన ఈ బంగారుబొమ్మ.. ఇప్పుడిప్పుడే నిదానంగా మళ్లీ సినిమాలకు సైన్ చేస్తున్నది. తెలుగులో నాగచైతన్య ’తండేల్’, తమిళంలో శివకార్తికేయన్ సినిమా ఇప్పటికే ఓకే చేసింది.
అమీర్‌ఖాన్ కొడుకు హీరోగా రూపొందుతోన్న సినిమా ద్వారా బాలీవుడ్‌లో అరంగేట్రం చేయనున్నది. ఇక నితేశ్ తివారీ దర్శకత్వంలో రూపొందుతోన్న ’రామాయణం’లో సీతగా నటిస్తున్న విషయం తెలిసిందే. మొత్తంగా మళ్లీ సాయిపల్లవి బిజీబిజీ అయిపోయింది. ఇక అసలు విషయానికొస్తే.. నటిగా ఇప్పటికే అన్ని వర్గాల ప్రేక్షకులనూ మెప్పించిన సాయిపల్లవి, త్వరలో మెగా ఫోన్ పట్టనుందట. ఈ విషయాన్ని స్వయంగా ఆమే తెలిపింది. ’నాకు డైరెక్షన్ చేయాలనే ఆలోచన ఉంది. దానికోసం నా అభిరుచికీ, ఆలోచనకూ తగ్గట్టు ఓ కథ కూడా రాసుకుంటున్నాను. ప్రస్తుతం అది ఆలోచన మాత్రమే. మరి నా కథకు నిర్మాతలెవరో నాకే తెలియదు. నాకు తెలిశాక మీకు చెబుతా’ అంటూ అందంగా నవ్వేసింది సాయిపల్లవి శంతామరై.

## 90ఏళ్లు పూర్తి
# చేసుకున్న చిత్ర పరిశ్రమ
## మలేషియా వేదికగా వేడుకలు: మంచు

తెలుగు చలన చిత్ర పరిశ్రమ 90 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించనున్నట్లు ’మా’ అధ్యక్షుడు మంచు విష్ణు తెలిపారు. ఈ వేడుకల ద్వారా ఫండ్ రైజ్ చేయనున్నట్లు తెలిపారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న ’మా’ సభ్యుల బాగోగుల కోసం వాటిని ఉపయోగించనున్నామన్నారు. మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ శనివారం ఉదయం నిర్వహించిన మీడియా సమావేశంలో మంచు మాట్లాడారు. మలేసియా వేదికగా జులై నెలలో వేడుకలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సినీ పెద్దలతో చర్చించి.. వారి ఆశీస్సులు తీసుకుని తేదీని ప్రకటిస్తాం. ఈ మేరకు జులైలో షూటింగ్‌లకు మూడు రోజులపాటు సెలవులు ఇవ్వాలని కోరాం. దీనిపై ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడు దిల్ రాజు సానుకూలంగా స్పందించారు. దేశంలోని ఐదు అసోసియేషన్లతో ’మా’ ఒప్పందం చేసుకుంది. తెలుగు చిత్ర పరిశ్రమ ఘన కీర్తిని చాటి చెప్పేందుకే ఈ వేడుకల నిర్వహణ అన్నారు. తెలుగు చిత్ర పరిశ్రమ ఇప్పుడు గొప్ప దశలో ఉంది.





# ఓటీటీ బిజినెస్‌లోకి ఎన్టీఆర్

టాలీవుడ్ స్టార్ హీరోలు సినిమాలే కాకుండా ఇతర బిజినెస్‌ల్లోకి ఎంటర్ అవుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే మహేష్ బాబు, విజయ్ దేవరకొండ, అల్లు అర్జున్ థియేటర్ బిజినెస్‌లోకి ఎంట్రీ ఇచ్చి సక్సెస్ సాధించారు. అయితే తాజాగా మరో స్టార్ హీరో మూవీ బిజినెస్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. టాలీవుడ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ ఓటీటీ బిజినెస్‌లోకి ఎంటర్ అవుతున్నట్లు తెలుస్తుంది. తాజాగా ఓ ఓటీటీ సంస్థ తారక్ కు భారీ ఆఫర్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఓటీటీకి చెందిన నిర్వహాకులు టాక్ షో ఒకటి ప్రారంభిస్తున్నామని దీనికి హోస్ట్‌గా తారక్ వ్యవహరించాలని కోరినట్లు టాక్. అయితే ఈ షోకు రెమ్యునరేషన్ ఇవ్వడమా లేదా ఓటీటీలో భాగస్వామ్యం ఇవ్వడమా అనే దానిపై చర్చ జరుగుతున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై తారక్ నుంచే రెస్పాన్స్ రావాల్సి ఉంది. సినిమాల విషయానికి వస్తే.. తారక్ ప్రస్తుతం కొరటాల శివతో దేవర అనే సినిమా చేస్తున్నాడు.


జాన్వీకాపూర్

Owner, Editor, Printed & Published : Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews@gmail.com, e-mail : gbuchireddy79@gmail.com